తరంగాలు

**రిపోర్టర్లు కావలెను**

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

**94949 23460**



ఎడిటర్ : దర్శం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

గురువారం

21 ఆగస్టు 2025

సంపుటి : 2

సంచిక : 3

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్ నామినేషన్

- ప్రధాని మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్ తదితరుల హాజరు

న్యూఢిల్లీ,
ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ బుధవారంనాడు తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా పలువురు మంత్రుల సమక్షంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను రాధాకృష్ణన్ సమర్పించారు. నామినేషన్ పక్రియలో భాగంగా నాలుగు సెట్ల పేపర్లు దాఖలు చేశారు. తొలి సెట్‌కు చీఫ్ ప్రపోజర్‌గా ప్రధాని ఉన్నారు. నామినేషన్ పత్రాల దాఖలుకు ముందు సీపీ రాధాకృష్ణన్ ప్రేరణా స్థల్ వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. నామినేషన్ పత్రాల దాఖలు అనంతరం సీపీ రాధాకృష్ణన్ విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం-మిగతా 2 లో




## హైదరాబాద్ అభివృద్ధికి ఏందరో కృషి

### అభివృద్ధిని కొనసాగించాలన్నదే మా పట్టుదల

- హైటెక్ సిటీ కడతామన్నా వ్యతిరేకించారు
- మూసీ ప్రక్షాళనతో ముందుకు సాగుతాం
- మరింత సుందర నగరంగా తీర్చిదిద్దుతాం
- ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయ శంకుస్థాపనలో రేవంత్

హైదరాబాద్
రాజీవ్ గాంధీ వల్లే ఐటీ రంగంలో చాలా మంది రాణిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆనాడు రాజీవ్ గాంధీ కంప్యూటర్ ను దేశానికి పరిచయం చేశారు.. పీవీ నర్సింహారావు స్పెషల్ ఎకనామిక్ జోన్ ను మంజూరు చేశారు.. నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హైటెక్ సిటీకి శంకుస్థాపన చేశారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఉమ్మడి రాష్ట్రంలో సీఎంలుగా -మిగతా 2 లో



## 30 రోజులు జైల్లో ఉంటే పదవులు గోవిందా

- పీఎం, సీఎం, మంత్రులెవరైనా.. పదవి ఊస్టే !
- తీవ్ర నేరారోపణలు ఎదుర్కొనే వారికి పదవీగండం
- కీలకమైన బిల్లును లోక్‌సభలో ప్రవేశ పెట్టిన అమిత్ షా
- బిల్లు ప్రతులు చించి గందరగోళం సృష్టించిన విపక్ష నేతలు
- ఇది రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని ఆందోళన


న్యూఢిల్లీ,
తీవ్ర నేరారోపణలు ఎదుర్కొనే వారికి పదవీగండం కలిగించేలా..కీలకమైన బిల్లును అమిత్ షా లోక్‌సభలో ప్రవేశ పెట్టారు. అయితే బిల్లు ప్రతులు చించి గందరగోళం సృష్టించిన విపక్ష నేతలు ఆందోళన చేశారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని ఆందోళన చేశారు. నేరారోపణలు ఎదుర్కొంటూ అరెరెస్టయి వరుసగా 30 రోజుల పాటు– జైల్లో ఉంటే ప్రధాని మంత్రి దగ్గర్నుంచి ముఖ్యమంత్రిని, మంత్రులను తమ పదవుల నుంచి -మిగతా 2 లో

## ఆన్లైన్ గేమింగ్ యాప్స్ కు బిగ్ షాక్..

### ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

- ఉల్లంఘిస్తే మూడేళ్ల జైలు శిక్ష , రూ.కోటి వరకు జరిమానా
- ఆర్థిక లావాదేవీల్లో ప్రమేయం ఉన్నవారికి అదే శిక్ష

న్యూఢిల్లీ
ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ఆగడాలకు చెక్ పెడుతూ కేంద్రం తీసుకువచ్చిన 'ది ప్రమేషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు–2025' బిల్లుకు లోక్‌సభ మూజువాణి ఓటుతో ఆమోదించింది. కేంద్ర ఎలక్ట్రానిక్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లోక్‌సభలో బుధవారంనాడు ఈ బిల్లును ప్రవేశపెట్టారు. బెట్టింగ్ యాప్‌లకు కొంతమంది బానిస అవుతుండటం, -మిగతా 2 లో





## ఫలించిన తెలంగాణ ఏంపీల పోరాటం

- 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా
- ఏంపీలను అభినందించిన మంత్రి తుమ్మల

హైదరాబాద్,
రాష్ట్రంలో రైతులకు తగినంత యూరియా సరఫరా చేయాలంటూ కేంద్రంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు చేసిన పోరాటం ఎట్టకేలకు ఫలించింది. తెలంగాణ రాష్ట్రానికి 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసేందుకు కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ మొత్తం ఈ వారంలో తెలంగాణకు సరఫరా చేస్తామని సదరు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దీంతో కర్ణాటక నుంచి 10,800 మెట్రిక్ టన్నుల యూరియా షిప్ మెంట్ ప్రారంభం కానుంది. ఈ వారంలో మరో మూడు షిప్‌మెంట్‌ల ద్వారా యూరియా సరఫరాకు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌కు ఆదేశాలు జారి చేసింది. రాష్ట్రంలో యూరియా -మిగతా 2 లో


## కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్డెక్కారు

### కేసీఆర్ పాలనలో ఇంతటి దైన్యం ఏనాడూ రాలే



- ఎరువుల కోసం మళ్లీ క్యూలు కట్టారు
- కాంగ్రెస్ చరిత్రలో రైతులను ఆదుకున్న దాఖలా లేదు
- ఈ దురవస్థలపై రైతన్నలు బాగా ఆలోచించాలి
- మీడియాతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్
పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదని.. మరి ఈ పరిస్థితి రాష్ట్రంలో ఎందుకు వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కోరుతున్నానన్నారు. హైదరాబాద్ నందినగర్‌లోని నివాసం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. గత రెండునెలలుగా తెలంగాణలో ఊరు, ఏ పల్లె చూసినా తండోపతండాలుగా రైతులు, వారి కుటుంబ సభ్యులు ఎక్కడికక్కడ అవస్థలు పడుతున్న పరిస్థితి, దయనీయమైన పరిస్థితి దేశం, రాష్ట్రం మొత్తం చూస్తున్నది. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి -మిగతా 2 లో



## పిఠాపురం మహిళలకు పవన్ కానుక

- శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీవ్రతాలు
- పదివేలమంది ఆడపడచులకు పసుపు, కుంకుమ, చీరలు పంపిణి

అమరావతి,ఆగస్టు20
శ్రావణమాసంలోని చివరి శుక్రవారం సందర్భంగా పిఠాపురం మహిళలకు ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కానుక ప్రకటించారు. 10 వేల మంది ఆడపడుచులకు పసుపు, కుంకుమ, చీరలు పంపిణీ చేయాలని ఆయన నిర్ణయించారు. పిఠాపురంలోని శ్రీ పాదగయ క్షేత్రంలోని ఉమా కుక్కుటేశ్వరస్వామి, పురుహూతిక -మిగతా 2 లో

## తెలంగాణలో మద్యం దుకాణాలకు టెండర్లు

### దరఖాస్తు పీజు రూ.2లక్షల నుంచి రూ.3లక్షలకు పెంపు



హైదరాబాద్,
తెలంగాణలో మద్యం దుకాణాల ఆశావాహులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాల టెండర్ల దరఖాస్తుకు ఆబ్కారీ శాఖ బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. అలాగే, దరఖాస్తుల ఫీజు కూడా భారీగా పెంచేసింది. దరఖాస్తు పీజు రూ.2లక్షల నుంచి రూ.3లక్షలకు పెంచినట్లు- పేర్కొంది. వచ్చే రెండేండ్ల కాల పరిమితి 2025 డిసెంబర్ నుంచి 27 నవంబర్ వరకుకి కి -మిగతా 2 లో

## యూరియా కొరత తీర్చండి

- లేకుంటే రైతులతో కలసి ఉద్యమిస్తాం
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు హెచ్చరిక



హైదరాబాద్,
తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు నానా అవస్థలు పడుతున్నారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. రైతులకు కంటి నిండా నిద్ర పట్టడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకు అగ్ర తాంబూలం ఇస్తే రేవంత్ ప్రభుత్వం అద:పాతాళానికి తొక్కుతోందని మండిపడ్డారు. హరీష్ రావు మాట్లాడుతూ.. 'నాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో చెప్పులు లైన్‌లో పెట్టే పరిస్థితి ఉండింది. కేసీఆర్ ప్రభుత్వం చెప్పులకు చెక్ పెట్టి రైతుల -మిగతా 2 లో

### మేడారం మహా జాతర నిర్వహణకు

## నిధులు మంజూరు

### రాష్ట్ర ప్రభుత్వం రూ.150 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ



హైదరాబాద్,
మేడారం సమ్మక్క–సారలమ్మ మహా జాతర నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.150 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గిరిజన సంక్షేమ శాఖ నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది.వచ్చే ఏడాది జనవరిలో నిర్వహించబోయే మేడారం మహా జాతరకు -మిగతా 2 లో

ఎడిటర్: రత్నం వాగారాజా RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

# హైదరాబాద్ అభివృద్ధికి ఎందరో కృషి

(మొదటి తరువాయి)

వ్యవహరించిన చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర ఉందని వెల్లడించారు. 1994 నుంచి 2014 వరకు హైదరాబాద్‌ను అప్పటి సీఎంలు అభివృద్ధి చేసినట్లు- పేర్కొన్నారు. గూగుల్‌లాంటి ప్రముఖ సంస్థల్లో తెలుగువారు పెద్ద పదవుల్లో ఉన్నారని తెలిపారు. మన ప్రాంత విద్యార్థులు ఇక్కడే చదువు కోవాలని పలు సంస్థలు నిర్మించారని గుర్తు చేశారు. గచ్చిబౌలిలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ ఇంటిగ్రేటెడ్ ఆఫీసులకు సీఎం శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. హైటెక్ సిటీ కట్టినప్పుడు అవహేళన చేశారు. హైదరాబాద్ నగరం సింగపూర్, టోక్యోతో పోటీ పడుతోంది. మన వద్ద అన్ని ఉన్నప్పుడు చిత్తశుద్ధితో పనిచేయడం కావాలి. అమెరికాలో మన ఐటీ- నిపుణులు పని చేయడం ఆపేస్తే స్తంభించిపోతుంది. రాష్ట్రంలో శాంతి భద్రతలతో కూడిన ఉద్యోగ భద్రత ఇచ్చాం. రాబోయే పదేళ్లలో వన్ బిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దుతాం అన్నారు. ఇప్పుడు మూసీ ప్రక్షాళన ఎందుకు అడ్డుకుంటున్నారు. మూసీ మురికిలో బతకాలని పేదలు ఎందుకు అనుకుంటారు? తెలంగాణ రైజింగ్ 2047తో అభివృద్ధి చేసుకుందాం. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన జరగాలి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సరైన సౌకర్యాలు లేవు. అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పిస్తుందోని రేవంత్ వెల్లడించారు. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా నిర్మాణం చేపట్టనున్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటీలో భాగంగా 30 కోట్లు- ఈ భవన నిర్మాణానికి అపర్ణ కన్స్ట్రక్షన్ కేటాయించిందన్నారు. నిజాం నవాబులు 400 ఏళ్ల చరిత్ర ఉన్న నగరంలో నిర్మించారు.. మాదాపూర్, కొండాపూర్, వట్టి నాగులపల్లి వరకు అభివృద్ధి చేసేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డితో పాటు- పలువురు ముఖ్యమంత్రులు కృషి చేశారు.. ప్రపంచంలోని 500కు పైగా కంపెనీలు ఇక్కడే ఉన్నాయి.. మరోవైపు, చిన్న చిన్న వర్షాలకే హైదరాబాద్ నగరం మునిగిపోతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన చేస్తామంటే కొందరు వద్దని అంటున్నారు.. ఈ నగరాన్ని ఇలాగే వదిలేద్దామా.. ప్రపంచానికి ఆదర్శంగా హైదరాబాద్ ను నిలుపుకుందామా? అని ప్రశ్నించారు. ప్రపంచం ఆశిస్తున్న స్థాయిలో హైదరాబాద్ కు ఇంకా డెవలప్‌మెంట్ చేయాల్సి ఉంది.. మనం న్యూయార్క్, టోక్యో లాంటి నగరాలతో పోటీ- పడాలి.. చిత్తశుద్ధితో సాధిస్తే ఏదైనా సాధ్యమవుతుందన్నారు. కాబట్టి, వరిజిబాల్ సిటీ-ని గోల్డెన్ సిటీ- చేయాలంటే మూసీ ప్రక్షాళన చేసి తీరాలి.. మనకు నదుల ప్రక్షాళన అవసరం.. గంగా, యమున, సబర్మతి నదులను ఆయా రాష్టాలు ప్రక్షాళన చేశాయి.. మనం కూడా మూసీని ప్రక్షాళన చేసుకోవాలన్నారు. పేదల కోసం స్థలాలు వెతకమని మంత్రులకు చెబుతున్నా.. వారికి ఇల్లు కట్టి ఇద్దాం.. సొంత ఇల్లు కళ నెరవేరాలంటే నగరం విస్తరించాలి.. మూసీ విస్తరించాలి.. రాత్రుళ్ళు అక్కడ బిజినెస్ నడవాలి.. నైట్ ఎకానమిని మూసీలో సృష్టించాలని రేవంత్ రెడ్డి సూచించారు. అయితే, గత ముఖ్యమంత్రుల దూరదృష్టితో హైదరాబాద్ కి అనేక అంతర్జాతీయ కంపెనీలు వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. ఇప్పుడు అమెరికాలోని సిలికాన్ వ్యాలీని శాసిస్తున్నాం.. మన వాళ్ళు ఒక్క రోజు పని చేయకపోతే అమెరికా కుప్పకూలిపోతుంది. కాగా, తెలంగాణ రైజింగ్ 2047 అంటు-న్నాం.. 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తెలంగాణ ఎదగాలని చెప్పుకొచ్చారు. ఇక, సంవత్సరానికి 15 వేల కోట్ల ఆదాయం ఇచ్చే రిజిస్ట్రేషన్ శాఖ బంగారు గుడ్డు పెట్టె- బాతు.. లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టి రాష్ట్రానికి ఆదాయం తెచ్చి పెడుతున్న వారిని దొంగలుగా చూస్తున్నారు.. నేరం చేసే వాళ్ళ మాదిరిగా రిజిస్ట్రేషన్ కు వచ్చే వాళ్ళను చూసే పరిస్థితి మారాలని సీఎం సూచించారు. అన్ని వసతులు ఈ ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉంటాయని రేవంత్ రెడ్డి సూచించారు. ఈ ప్రభుత్వం మీది.. మీకు వసతులు కల్పించడం వల్ల మంచి పేరు వస్తుంది.. 144 సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సంవత్సరానికి 19 లక్షల డాక్యుమెంట్లు- చేస్తున్నాం.. విదేశాల్లో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు మంచి పేరు ఉంది.. అన్ని ప్రభుత్వ శాఖలను ప్రక్షాళన చేయాలి.. 2034లో ప్రపంచం హైదరాబాద్ ను ఫ్యూచర్ సిటీగా చూడడానికి రావాలి.. అన్ని విభాగాలు అక్కడి నుంచే పని చేయాలని వెల్లడించారు. ఇక, జూన్ 2వ తేదీ లోపు 11 ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలు పూర్తి చేయాలి.. కేవలం 8 నెలల్లోనే అపర్ణ కన్స్ట్రక్షన్ వారు ఇంటిగ్రే-టె-డ్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసు నిర్మాణం పూర్తి చేస్తారని ముఖ్యమంత్రి రేవంత్ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్డెక్కారు

(మొదటి తరువాయి)

చిల్ల రాజకీయాలు చేయడం తెలుసు. బురదజల్లడం తెలుసు. కానీ, పనికివచ్చే ఒక్క పని చేతకాదని స్పష్టంగా తేలిపోయింది. చాతకాని కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన వల్ల రైతులు ఒక బస్తా ఎరువు దొరక్క ఆగమాగమవుతున్న పరిస్థితి రాష్ట్రంలో కనిపిస్తున్నది. చివరికి పంట అమ్ముకోవాలి.. పంట కొనాలే ప్రభుత్వం అంటే రైతులు అధికారుల కాళ్లపై పడే దుస్థితి ఉందన్నారు. నేడు ఎరువుల బస్తాల కోసం కూడా ఎక్కడికక్కడ రైతులు కాళ్లావేళ్లపడి అధికారులను బతిమిలాడుకునే పరిస్థితి కనిపిస్తున్నది. అధికారుల కాళ్లు పట్టుకునే దౌర్భాగ్యమైన పరిస్థితి కనిపిస్తున్నదని అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ చరిత్ర ఎన్నడూ కూడా రైతుల విషయంలో సానుకూలమైన చరిత్ర కాదు. రైతులకు మేలు చేసే చరిత్ర కాదు. ఇవాళ మళ్లీ ఒకసారి ఆనాటి రోజులు తెస్తామని హామీ ఇచ్చిందో కాంగ్రెస్ పార్టీ.. దానికి అనుగుణంగానే.. ఆనాడు అర్ధరాత్రి బాయికాడ పండుకునే దుస్థితి ఉండెనో.. ఇవాళ మరోసారి చివరి మహిళా రైతు ఎరువుల దుకాణం వద్ద పడుకునే దుస్థితి కూడా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పతనం మూలాన కనిపిస్తున్నది. కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వంలో ఆరు నెలల ముందే బఫర్ స్టాక్ తెప్పించి ఎక్కడికక్కడ గోదాములను సీజన్ మొదలుకాక ముందే నింపి పెట్టేది. భారత్‌లో ఎక్కడ యూరియా దొరికినా అక్కడి నుంచి తెప్పించి.. రైతుల కడుపులో చల్లకదలకుండా కూర్చునే విధంగా.. ఇంటికే ఎరువుల బస్తాలు పంపిన పరిస్థితిని కేసీఆర్ పాలనలో చూశాం. 4లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల సామర్థం ఉన్నది మేం బాధ్యతలు చేపట్టిననాడు. రైతులకు మేలు జరగాలని 24లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి సంవత్సరం, సంవత్సరన్నర లోపే తీసుకెళ్లిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదని కెటిఆర్ గుర్తు చేశారు. గోదాములు ఉన్నా, రైతువేదికలున్నా, కష్టపడే రైతులు ఉన్నా.. కేసీఆర్ కష్టపడి చేయించిన మిషన్ కాకతీయ చెరువులు, అద్భుతంగా కట్టిన కాళేశ్వరంతో సహా ప్రాజెక్టులు కళకళలాడుతున్నా.. కానీ, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం వానాకాలం సీజన్ మొదలైనా దున్నపోతుపై వానపడ్డట్లుగా ఉన్నది. కనీసం ప్లానింగ్ లేదు. సమీక్ష లేదు, సన్నద్ధ లేదు. ఎక్కడ ఆలోచన, ప్రణాళిక లేదు. ప్రణాళిక, అనుభవ రాహిత్యం, పరిపాలన చేతగానితనం, ఇతర అంశాలపై దృష్టిపెట్టడం వల్ల ఇవాళ రాష్ట్రంలో రైతులు అవస్థలు పడుతున్నరు. ఒక్కటంటే ఒక్కరోజు ముఖ్యమంత్రి వ్యవసాయంపై, ఎరువులపై సమీక్ష చేయలేదు. కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి విజ్ఞప్తి చేసింది లేదు. పేరుకు రాహుల్ గాంధీనికి కలిసేందుకు వెళ్లి.. ఏదో కాగితం ఇచ్చి రావడం కాదు. సీనియస్‌గా, సిన్సియర్‌గా ఇక్కడ ఏ పరిస్థితి ఉంది? ఎట్లా వ్యవసాయ విస్తరణ కేసీఆర్ హయాంలో జరిగింది? దానికి అనుగుణంగా ఎంత ఎరువు కావాలనే ఇండెంట్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వెళ్లలేదు. ముందస్తు ప్రణాళిక తయారు చేయలేదు. దాని ఫలితంగానే రాష్ట్రంలో ఎరువుల కొరత కనిపిస్తుంది. కేసీఆర్ ఉన్న పదేళ్లు ఎన్నడూ లైన్లు లేవు. ఎరువుల కోసం కొట్లాడుకునే పరిస్థితి లేదు. పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కేటీఆర్ కోరారు.


## తెలంగాణలో మద్యం దుకాణాలకు టెండర్లు

(మొదటి తరువాయి)

సంబంధించి లాటరీ పద్ధతి ద్వారా మద్యం దుకాణాల లైసెన్సులను ఎంపిక చేయనుంది. మద్యం దుకాణాల కేటాయింపులో గౌడ్‌లకు 15 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లను ప్రభుత్వం కల్పించనుంది. మద్యం దుకాణాలకు 6 శ్లాబ్‌లలో ఎక్సైజ్‌శాఖ లైసెన్స్‌లు జారీ చేయనుంది.

## పిఠాపురం మహిళలకు పవన్ కానుక

(మొదటి తరువాయి)



అమ్మవారి ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలకు ఏర్పాట్లు చేశారు. 22వ తేదీ ఉదయం 5 గంటల నుంచి ఈ వరలక్ష్మి వ్రతాలు ప్రారంభం కానున్నాయి. మొత్తం 5 విడతలుగా వరలక్ష్మి వ్రతాలు నిర్వహిస్తారు. ఒక్కో బ్యాచ్‌కు ఒక్కో అమ్మవారి పేరున అంబిక, భ్రమరాంబ, చాముండి, దుర్గ, ఈశ్వరి అని నామకరణం చేశారు. ఉదయం 5 గంటల నుంచి 12.30 గంటల వరకు బ్యాచ్‌ల వారీగా వరలక్ష్మి వ్రతం నిర్వహిస్తారు. మధ్యాహ్నం ఒంటిగంట తర్వాత వచ్చే ఆడపడుచులకు కూడా పసుపు, కుంకుమ, చీరలను కానుకగా అందిస్తారు. మొత్తం 10 వేల మంది ఆడపడుచులకు చీరల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి సంబంధించిన కూపన్ల పంపిణీ గురువారం నుంచి ప్రారంభమవుతుంది. కూపన్లపై సమయం ముద్రించి ఉంటు-ంది. ఆ సమయానుసారం వ్రతానికి ఏర్పాట్లు- చేసుకోవాలని మహిళలకు సూచించారు. చీరలను దేవాలయ సిబ్బంది, పోలీసులు, జనసేన వాలంటీర్లు పంపిణీ చేయనున్నారు.

## యూరియా కొరత తీర్చండి

(మొదటి తరువాయి)

చెంతకు యూరియా అందించింది. నేడు రైతులు యూరియా కోసం అష్టకష్టాలు పడుతుంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది. రైతులకు యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పెయిల్ అయింది. సగంమంది రైతులకు రుణమాఫీ కాలేదు. వడ్లు అమ్మి మూడు నెలలు అయినా రైతులకు 1300 కోట్ల రూపాయలు బోనస్ డబ్బులు ఇవ్వలేదు. రుణమాఫీ పేరిట ఎంతకాలం రైతుల ఉసురు పోసుకుంటావ్ రేవంత్ రెడ్డి?. అన్నీ ఎగ్గొట్టడం తప్ప.. రేవంత్ రెడ్డి ఇచ్చింది ఏమిటి?. కేసీఆర్ గోదావరి జలాలతో రైతుల పాదాలు కడిగారు. రేవంత్ రెడ్డి యూరియా కోసం రైతులతో పోలీసుల కాళ్లు మొక్కిస్తున్నారు. ఏ ఎన్నికలు పెట్టినా కాంగ్రెస్‌కు ఆ చేతులే గుణపాఠం చెబుతాయి. అందాల పోటీ-లకు మీటింగ్‌లు పెట్టావు కానీ రైతుల కోసం ఎందుకు మీటింగ్‌లు పెట్టడం లేదు. రేవంత్ రెడ్డి చేతగాని ముఖ్యమంత్రి. బడే భాయ్ చోట భాయ్ కలిసి రైతులకు ఏం న్యాయం చేశారు. రైతులకి యూరియా ఇవ్వని కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో తిరిగే హక్కు లేదు. 51సార్లు డిల్లీ వెళ్లిన రేవంత్ రెడ్డికి రైతులకు యూరియా ఇచ్చే దమ్ములేదు, ముందుచూపు లేదు. రాష్టంలో రేవంత్ రెడ్డి ఎమర్జెన్సీ పాలన తెచ్చారు. యూరియా ఇవ్వని కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ అడ్డుకుంటాం. వెంటనే రైతులకు యూరియా అందించాలి. లేకుంటే యూరియా కోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం అని హెచ్చరించారు.

## మేడారం మహా జాతర నిర్వహణకు నిధులు మంజూరు

(మొదటి తరువాయి)

ఏర్పాట్లు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా మంజూరు చేసిన నిధుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లూ భట్టి విక్రమార్క, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ లకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్ నామినేషన్

(మొదటి తరువాయి)

చేసారు. నామినేషన్ పత్రాల దాఖలుకు మంత్రులు, ఎన్డీయే నేతలతో కలిసి వెళ్లామని, ఉపరాష్ట్రపతి పదవికి రాధాకృష్ణన్ వన్నెతెస్తారని, దేశం మరింత ప్రగతి పథంలోకి వెళ్తుందని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 9న ఉప రాష్ట్రపతి ఎన్నికల జరగనుండగా, విపక్ష అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని నిలిపారు. ఉపరాష్ట్రపతి పదవికి ఎన్డీఏ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీపీ రాధాకృష్ణన్‌ను టీడీపీ ఎంపీలు అభినందించారు. ఆయన నామినేషన్ పత్రాలపై కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు, తెన్నేటి కృష్ణప్రసాద్ సంతకాలు చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్‌కే తాము మద్దతిస్తామని వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మూడ్రోజుల క్రితమే తమ పార్టీ అధినేత జగన్‌కు ఫోన్ చేసి మద్దతు కోరారని.. జగన్ ఆ మేరకు హామీ ఇచ్చారని తెలిపారు. ఒకసారి హామీ ఇచ్చిన తర్వాత తమ వైఖరి మార్చుకోబోమని స్పష్టంచేశారు.

## 30 రోజులు జైల్లో ఉంటే పదవులు గోవిందా

(మొదటి తరువాయి)

తొలగించే మూడు కీలక బిల్లులను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఈ బిల్లులను ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ బిల్లులు రాజ్యాంగ స్ఫూర్తికి, సమాఖ్యవాదానికి వ్యతిరేకంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టే సమయంలో అధికార, ప్రతిపక్ష పార్టీల సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. కొంత మంది ప్రతిపక్ష ఎంపీలు ఆ బిల్లు ప్రతులను చింపేసి అమిత్ షా వైపు విసిరేశారు. వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలు చేశారు. గుజరాత్ హోం మంత్రిగా ఉండగా అమిత్ షా కూడా అరెస్ట్ అయ్యారని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ విమర్శించారు. ఆ విమర్శను అమిత్ షా ఖండించారు. అరెస్ట్‌కు ముందే తాను తన పదవికి రాజీనామా చేశానని తెలిపారు. కోర్టు నిర్దోషిగా ప్రకటించిన తర్వాతే తిరిగి ప్రభుత్వంలో చేరానని స్పష్టం చేశారు. ఈ బిల్లు ఆమోదం పొందితే నేర చరిత్ర ఉన్న నేతలకు కష్టకాలం మొదలైనట్టే. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి 30 రోజుల పాటు- జైలు జీవితం గడిపితే ప్రధాన మంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు వీలు కల్పిస్తుంది. కనీసం ఐదేళ్లు శిక్ష పడే నేరానికి పాల్పడి, 30 రోజులు జైలు జీవితం గడిపిన వ్యక్తి 31వ రోజు వారి పదవిని వదులుకోవాల్సి ఉంటుంది. తీవ్ర గందరగోళం మధ్య లోక్‌సభ వాయిదా పడింది.

## ఆన్లైన్ గేమింగ్ యాప్స్ కు బిగ్ షాక్..

(మొదటి తరువాయి)

మనీలాండరింగ్, ఆర్థిక అవకతవకలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో కేంద్రం ఈ బిల్లు తీసుకువచ్చింది. బిల్లుపై అశ్వని వైష్ణవ్ మాట్లాడుతూ, ఈ-స్పోర్ట్స్‌కి అధికారిక గుర్తింపు, అలాగే శిక్షణా కేంద్రాలు, అకాడమీలు, పరిశోధన కేంద్రాల ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుందన్నారు. సోషల్, విద్యా గేమ్స్ అభివృద్ధికి కేంద్రం మద్దతు తెలుపుతోందని, తద్వారా భారతీయ విలువలతో గేమ్స్ ప్రోత్సాహం అందిస్తుందని అన్నారు. ఆన్‌లైన్ మనీ గేమ్స్ ప్రకటనలు, లావాదేవీలు నిషేధం - బ్యాంకులు, పేమెంట్ సిస్టమ్స్ బ్లాక్ చేస్తారు. కేంద్ర స్థాయిలో ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ ఏర్పాటుకు సంసిద్ధత. నిబంధనల ఉల్లంఘనకు జైలు శిక్ష, జరిమానా విధిస్తారు. డిజిటల్ ఇండియాలో సమతుల్యత, వినూత్నతకు ప్రోత్సాహం, సమాజ రక్షణకు ఈ బిల్లు పాటుపడుతుందని కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి ఆన్‌లైన్ గేమ్స్ అందిస్తున్న వారికి మూడేళ్ల జైలు కానీ రూ.కోటి జరిమానా కానీ, రెండూకానీ విధించాలని బిల్లులో ప్రతిపాదించారు. ఈ గేమ్స్‌కు సంబంధించి అడ్వర్టయిజ్‌మెంట్లలో భాగం పంచుకుంటే గరిష్టంగా రెండేళ్ల జైలు, రూ.50 లక్షల జరిమానా విధిస్తారు. వీటి ఆర్థిక లావాదేవీల్లో ప్రమేయం ఉన్న వారికి గరిష్టంగా మూడేళ్ల జైలు, రూ. కోటి జరిమానా ఉంటుంది.

## ఫలించిన తెలంగాణ ఎంపీల పోరాటం



(మొదటి తరువాయి)

కొరతపై పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ ఎంపీలు ఆందోళనలకు దిగారు. దీంతో తెలంగాణ రైతాంగం యూరియా కోసం పడుతున్న కష్టాలు దేశానికి తెలిసింది. దీంతో కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రిత్వ శాఖ స్పందించింది. కేంద్రం తెలంగాణకు భారీగా యూరియా సరఫరా చేయడంపై రాష్ట్ర ఎంపీలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు. ప్రతి పక్ష పార్టీలు రాజకీయ స్వార్థం కోసం చేసే కుట్రలపై ఆలోచన చేయాలంటూ రైతాంగానికి ఆయన కీలక సూచన చేశారు. తెలంగాణకు కేటాయించిన యూరియా సకాలంలో సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వం వివక్ష కారణంగానే రైతులకు ఇబ్బందులు ఏర్పాడ్డాయని తెలిపారు. తెలంగాణ రైతుల శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటు-ందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. తెలంగాణలో రైతులకు యూరియా అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రంలోని మోదీ సర్కార్ మీనమేషాలు లెక్కిస్తుందని రాష్ట్ర ప్రభుత్వంలోని అగ్రనేతలు ఆరోపించారు. అంతేకాకుండా.. బీజేపీ యేతర పాలిత రాష్ట్రలపై మోదీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందంటూ వారు మండిపడ్డారు. యూరియా కొరతపై దేశ రాజధాని ఢిల్లీ సాక్షిగా నిలదీయాలంటూ పార్టీ ఎంపీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సూచించిన సంగతి తెలిసిందే.

# సమాచార విప్లవానికి ఆద్యుడు రాజీవ్ గాంధీ

**మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 81వ జయంతి సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ నివాళులర్పించిన ఎమ్మెల్యే నాగరాజు, ఎమ్మెల్సీ సారయ్య , జిల్లా అధ్యక్షురాలు స్వర్ణ**






**హన్మకొండ ప్రతినిధి, ఆగస్టు 20,తరంగాలు:** సమాచార విప్లవానికి ఆద్యుడు రాజీవ్ గాంధీ అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. భారతదేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసిన దూరదర్శి, భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 81వ జయంతి సందర్భంగా హన్మకొండ డిసిసి భవన్ జిల్లా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కెఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి భారతదేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.
అనంతరం ఎంజిఎం ఆస్పత్రి కూడలి లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జిల్లా పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తో కలిసి ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు, ఆలోచనలు, భారతదేశ ప్రగతిలో వారి పాత్రను గణనీయమని కొనియాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన అవిశ్రాంత ధీరుడు, నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు భారత మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ అన్నారు.సమాచార విప్లవానికి ఆద్యుడు రాజీవ్ గాంధీ, భారతదేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసిన దూరదర్శి, భారరత్న, ప్రధానిగా ఉన్న కొన్నేళ్ళల్లోనే ఎన్నో సంస్కరణలు చేసిన గొప్ప మహనీయుడు రాజీవ్ గాంధీ అని ఎమ్మెల్యే కొనియాడారు. భారతదేశంలో కంప్యూటర్లు, టెలీ కమ్యూనికేషన్ ఇవన్నీ ఇంత అభివృద్ధి చెందాయి అంటే అదంతా రాజీవ్ గాంధీ చొరవే సాధ్యమైంది అన్నారు.రాజీవ్ తెచ్చిన అతి ముఖ్యమైన పాలసీల్లో ఇది ఒకటి. జాతీయ సమైక్యత, సాంస్కృతిక, ఆర్థిక అభివృద్ధిని సాధించడానికి, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రాథమిక స్థాయి నుంచి యూనివర్సిటీ, కాలేజీ స్థాయిల వరకు విద్యను అందించడం లక్ష్యంగా 1968లో ఇందిర ప్రభుత్వం మొదటి నేషనల్ పాలసీ ఫర్ ఎడ్యుకేషన్ ను ప్రవేశపెట్టిందన్నారు.
మాల్దీవుల విషయంలో , శ్రీలంక తమిళుల విషయంలో ఆయన జోక్యం, తీసుకున్న నిర్ణయాలు రాజీవ్ మరణాన్ని శాసించాయి. శ్రీలంక సైన్యానికి సపోర్టుగా, వేర్పాటువాద సంస్థ లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం(ఎల్టీటీఈ) 1987లో అప్పటి ప్రధాని అయిన రాజీవ్ గాంధీ ఇండియన్ పీస్ కీపింగ్ ఫోర్స్ ని పంపినందుకు..ఈ ఫోర్స్ శ్రీలంక తమిళులపై దారుణాలకు తెగబడిందనే కోపంతో ఎల్టీటీఈ రాజీవ్ గాంధీని హత్య చేసింది. 1991లో మే21 పెరంబదూర్ ఎన్నికల కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్ళిన ఆయనను శ్రీలంక టైగర్స్ ఆత్మాహుతి సభ్యురాలు పూలదండలో బాంబును పెట్టి తనను తాను పేల్చుకుంది. రాజీవ్ గాంధీకి దండ వేస్తుఎన్న సమయంలో ఇది జరిగింది. ఈ దాడిలో ఆయనతో పాటూ 14 మంది చనిపోగా...40 మంది గాయాలపాలయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గుర్తుకు చేశారు.
ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, డివిజన్, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలకు గురవుతున్న అమాయక ప్రజలు

**-నగదు పోగొట్టుకున్న బాధితులకు రీఫండ్ చేసే వరకు పోలీస్ అధికారులు క్షేత్రస్థాయిలో దృష్టి పెట్టాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్**





**ఖమ్మం జిల్లా బ్యూరో/ఆగస్టు20(తరంగాలు) ఖమ్మం :** సైబర్ నేరాలకు బలైపోయి నగదు పోగొట్టుకున్న అమాయక ప్రజల నగదు రికవరీ చేసేంతవరకు అధికారులు క్షేత్రస్థాయిలో దృష్టి పెట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారుల ఆదేశించారు.సైబర్ నేరాలలో బ్యాంక్ ఖాతాలో స్తంభింపజేసిన నగదు ప్రాసెస్ ప్రకారం తిరిగి భాధితులకు రిఫండ్ చేయడంలో తీసుకోవాల్సిన చర్యలపై వీడియో కాన్ఫిరెన్ ద్వారా పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..సైబర్ మోసాన్ని గుర్తించిన వెంటనే "గోల్డెన్ అవర్" లో సైబర్ మోసాన్ని గుర్తించి ఫిర్యాదు చేయడం చాలా ముఖ్యమని అన్నారు. నేరాన్ని సైబర్ సెక్యూరిటీ వెంటనే నివేదించడం వల్ల నిందితుడి బ్యాంకు ఖాతాలు డిజిటల్ వాలెట్లలో కాజేసిన సొమ్ము మొత్తాన్ని స్తంభింపజేయడానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయని అన్నారు,తద్వారా బాధితులకు రీఫండ్లను సులభతరం చేస్తుందని అన్నారు.పౌరులకు గణనీయమైన ఆర్థిక నష్టాలను కలిగించే సైబర్ నేరాల నేపథ్యంలో నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా స్టేషన్ హౌస్ ఆఫీసర్లు ఎఫ్ఐఆర్లు నమోదు మొదలు బాధితులకు రీఫండ్లు చేయడంలో సులభతరం అయిన నేపథ్యంలో సైబర్ నేరలకు గురైన బాధితులు 1930 కి కాల్ చేయడం ద్వారా లేదా cybercrime.gov.in పోర్టల్లో వెంటనే ఫిర్యాదు చేయాలని కోరారు.అదేవిదంగా అపరిచితులు సంస్థలతో ఆన్లైన్లో వ్యక్తిగత లేదా ఆర్థిక సమాచారాన్ని పంచుకోవద్దని సూచించారు. విభిన్న ఖాతాలకు బలమైన,ప్రత్యేకమైన పాస్వర్డ్లను ఉపయోగించి, వాటిని తరచుగా మార్చుకోవాలని, దుష్పరిమాణాల నుండి రక్షించుకోవడానికి మీ సాఫ్ట్వేర్ మరియు భద్రతా వ్యవస్థలను అప్డేట్ చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఏసీపీ సైబర్ క్రైమ్ ఫణిందర్,సిసిఆర్బీ ఏసీపీ సాంబరాజు, సిఐ స్వామి ఎస్సై.విజయకుమార్ పాల్గొన్నారు.

# పంట బీమా చెల్లింపుల్లో ఆలస్యం

**రైతుల సమస్యలపై పార్లమెంట్ లో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య**



**న్యూఢిల్లీ,ఆగస్టు 20,తరంగాలు** ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద రైతులకు రావలసిన పంట బీమా డబ్బులు ఆలస్యంగా అందుతున్నాయని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లోక్సభలో ప్రస్తావించారు. ఈ ఆలస్యం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎంపీ తెలిపారు. పీఎంఎఫ్బీవై కింద రైతులకు గత మూడు సంవత్సరాలుగా ఎంత మొత్తంలో డబ్బులు బకాయిగా ఉన్నాయో, ఆలస్యం జరిగినప్పుడు రైతులకు వడ్డీ ఇచ్చారా లేదా, భవిష్యత్తులో ఇలాంటి జాప్యం జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటారనే అంశాలపై కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ వివరణ కోరారు.ఈ మేరకు కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి రామనాథ్ ఠాకూర్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2016 నుంచి ఇప్పటివరకు 1.89 లక్షల కోట్లలో 1.85 లక్షల కోట్లు చెల్లించారని, ఇంకా 3,249.70 కోట్లు బకాయిగా ఉన్నాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో ఎక్కువ మొత్తంలో డబ్బులు బకాయిగా ఉన్నట్లు తెలిపారు. రైతుల సమస్యలు పరిష్కరించడానికి గ్రీవెన్స్ కమిటీలు, ఫిర్యాదుల కోసం హెల్ప్లైన్ 14447, ఆన్లైన్ పోర్టల్ ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. అలాగే ఆలస్యంగా చెల్లించినప్పుడు 12శాతం వడ్డీ ఇవ్వాలనే నిబంధన ఉందని మంత్రి తెలిపారు.ఖరీఫ్ సీజన్ మొదలవుతున్న తరుణంలో రైతుల ఆందోళనలు కొనసాగుతున్నాయని, ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని ఎంపీ డా. కడియం కావ్య కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# కేసముద్రంలో టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ సర్వీస్ పాయింట్ ప్రారంభం





**మహబూబాబాద్, ప్రతినిధి, కేసముద్రం, ఆగస్టు. 20, తరంగాలు:** కేసముద్రం పట్టణంలో శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ భవనం పైన గల మొదటి అంతస్తులో టాటా ఎఐఎ లైఫ్ ఇన్సూరెన్స్ కస్టమర్ సర్వీస్ పాయింట్ ఆఫీస్ గణంగా ప్రారంభోత్సవం జరిగింది.దీనికి ముఖ్య అతిథులుగా టాటా వరంగల్ బ్రాంచ్ మేనేజర్ కె లక్ష్మణ్ సిబిఎ జీ వీరేశం కేసముద్రం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి గోపా అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ రావుల మురళి మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి చందా గోపి బాలు నాయక్ సుధాకర్ జాఫర్ తుంపిల్ల వెంకన్న వీరన్న ఉపేందర్ టాటా ఎస్బిఎ సత్యం నగేష్ కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవ అనంతరం టాటా లైఫ్ ఇన్స్యూరెన్స్ యొక్క ప్రాముఖ్యత గురించే మేనేజర్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి జీవిత భీమా అనేది తప్పని సరిగా కల్పించాలనే సంకల్పం తో ఈ రోజు టాటా ఆఫీస్ ప్రారంభించటం చేయడం జరిగినది అలాగే సీనియర్ లైఫ్ అండ్ హెల్త్ ఇన్సూరెన్స్ ప్లానర్ డాక్టర్ మోహన్ నాయక్ వనిత మాట్లాడుతూ కేసముద్రం మండల ప్రజలు పట్టణ వాస్తవ్యులు అందరూ కూడా ఈ సర్వీసు పాయింట్ ను ఉపయోగించూకోగలరని తెలియజేశారు.

# పేదలకు లబ్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్**



**తొర్రూరు, ఆగస్టు 20,తరంగాలు:** పేదలకు అన్ని విధాలుగా లబ్ధి చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న కొత్త రేషన్ కార్డులను బుధవారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు తొర్రూరు పట్టణంలోని రేషన్ షాప్ లో నూతన లబ్ధిదారులకు కార్డులను సోమ రాజశేఖర్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పేదల కష్టాలను అర్థం చేసుకొని ఆహార భద్రతతో పాటు రేషన్ కార్డులను అందించిందన్నారు. పల్లె ప్రజలకు అండగా నిలిచే విధంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య,చాపల బాపురెడ్డి,గంజి విజయపాల్ రెడ్డి,గుండాల నర్సయ్య,జలకం శ్రీనివాస్, వెంకటాచారి,తాళ్లపల్లి బిక్షం గౌడ్, సొంటి రెడ్డి భాస్కర్ రెడ్డి, నడిగడ్డ శ్రీనివాస్,కల్లూరి కుషాల్, రాజేష్ యాదవ్, జింజిరాల మనోహర్,ముద్దసాని సురేష్, వెలుగు మహేశ్వరి, పంజా కల్పన, జలీల్,గూడేల్లి రామచంద్రయ్య, జలగం వెంకన్న,మహేష్ యాదవ్, యశోద,దేవేందర్, రేషన్ షాప్ డీలర్లు సోమిరెడ్డి, సోమయ్య, శ్రీనివాస్, వార్డు ఆఫీసర్లు మురళి, అజయ్, నరేష్, సురేష్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# వైరా రిజర్వాయర్,పర్యాటక ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





**ఖమ్మం జిల్లా బ్యూరో/ఆగస్టు20 (తరంగాలు) ఖమ్మం:** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలోని రిజర్వాయర్ పర్యాటక ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ పరిశీలించారు.ఈ సందర్భంగా రిజర్వాయర్ ఆనకట్ట సమీపంలోని పర్యాటక ప్రాంతం గుట్టలను బోటింగ్ ప్రాంతాన్ని కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా పర్యాటకశాఖ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆనకట్ట సమీపంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రిజర్వాయర్ ఆనకట్ట సమీపంలోని పర్యాటక ప్రాంతాన్ని టూరిజం శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.అనంతరం మత్స్యశాఖ విత్తన కేంద్రాన్ని కలెక్టర్ అనుదీప్ ఆకస్మిక తనిఖీ చేశారు.మత్స్య శాఖ విత్తన కేంద్రంలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు.మున్సిపల్ కార్మికులతో మత్స్యశాఖ విత్తన కేంద్రంలో పిచ్చి మొక్కలను చెత్తను తొలగించాలని కోరారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టూరిజం శాఖ అధికారి సుమన్ చక్రవర్తి మత్స్య శాఖ శాఖ ఎడి .శివప్రసాద్ తహసిల్దార్ శ్రీనివాసరావు,మున్సిపల్ కమిషనర్ వేణు,మండల అధికారులు పాల్గొన్నారు.

# గణపురంలో ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**గణపురం ఆగస్టు 20 తరంగాలు:** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలను బుధవారం గణపురం మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కిరి శ్రీనివాస్,మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ గౌడ్, మాజీ సర్పంచ్ నారగని దేవేందర్ గౌడ్, గుర్రం తిరుపతి గౌడ్, గుర్రం సదానందం యువజన నాయకులు దూడపాక పున్నం, సీనియర్ నాయకులు, ఇమ్మడి వెంకటేశ్వర్లు, రామగిరి సంపత్, సుధాకర్ రెడ్డి, ఆలూరి మొగిలయ్య, ఎస్ కే జానీ. మోషే. గణేష్. తదితరులు పాల్గొన్నారు.

ఎడిటర్ : రత్నం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

# గిరిజన పాఠశాల కు నూతన భవనం మంజూరు చేయాలి

**బోదాపురం ప్రభుత్వ గిరిజన ప్రాథమిక ఆదర్శ పాఠశాలకు నూతన బిల్డింగును మంజూరు చేసి త్వరితగతులు నిర్వహించాలి**

**బహుజన్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బిఎస్ఎఫ్ఐ)**



**తరంగాలు,వెంకటాపురం :-** మండలంలోని భోదాపురం గ్రామంలో ప్రభుత్వ గిరిజన ప్రాథమిక ఆదర్శ పాఠశాల ను బహుజన్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వెంకటాపురం మండల నాయకులు సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా బిఎస్ఎఫ్ఐ వెంకటాపురం మండల అధ్యక్షులు ఎస్ సాయికుమార్ మాట్లాడుతూ పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరిందని వర్షం వస్తే విపరీతంగా కురుస్తుందని పై పెచ్చులు పిల్లల మీద రాలి పడుతున్నాయని ఏదో ఒక రోజు కులే ప్రమాదం ఉందని విద్యార్థుల ప్రాణాలకు హాని పొంచి ఉందని అన్నారు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను స్కూలుకు పంపించాలంటే భయపడుతున్నారని అన్నారు తక్షణమే ఈ పాఠశాలను ఉన్నతాధికారులు పరిశీలించాలని తక్షణమే శిథిలావస్థకు చేరిన ఈ బిల్డింగ్ ని తొలగించి నూతన బిల్డింగ్ ని మంజూరు చేసి త్వరితగతిన నిర్మించాలని డిమాండ్ చేశారు తద్వారా విద్యార్థుల ఉపాధ్యాయుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరారు లేనియెడల ఈ సమస్య పరిష్కారానికై భారత రాజ్యాంగ పరిధిలో ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమిస్తామని ఉన్నతాధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ఐ నాయకులు ఎక్కల వెంకటేష్ దెబ్బకట్ల నాగరాజు సుంకరి రాజు పాల్గొన్నారు

# ఆదర్శ పాఠశాల లో మాక్ పోలింగ్






**జఫర్గడ్ ప్రతినిధి, ఆగష్టు 20,(తరంగాలు):** ప్రభుత్వ మోడల్ స్కూల్లో బుధవారం విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించారు. హెడ్ బాయ్, డిప్యూటీ హెడ్ బాయ్, హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ గర్ల్ విభాగాల్లో ఎన్నిక జరిగింది. విద్యార్థులు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. హెడ్ బాయ్ గా బొజ్జ గణేష్, హెడ్ గర్ల్ గా దుబ్యాల శివాని, డిప్యూటీ హెడ్ బాయ్ గా గంధం రామ్ చరణ్, డిప్యూటీ ఎడ్ గర్ల్ గా మోరె కోమలత ఎన్నికల్లో గెలుపొందారు. వీరిని ప్రిన్సిపాల్ డాక్టర్ కే శ్రీకాంత్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే పిల్లలకు ఎన్నికలు నిర్వహించటం వల్ల ఎన్నికల విధానం, ప్రజాస్వామ్యం గురించి విద్యార్థులకు అవగాహన కలుగుతుందన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాధాన్యత ఎలా ఉంటుందో అనుభవంగా పిల్లలు తెలుసుకున్నారని అన్నారు. అలాగే పిల్లల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. పిల్లలందరూ ఎన్నికల్లో పాల్గొని ప్రజాస్వామిక స్ఫూర్తిని చాటారని కొనియాడారు. పిల్లలు ఇదే స్ఫూర్తితో తమలోని నాయకత్వ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని, పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్ల దుస్థితికి ఆటో డ్రైవర్ నిరాహార దీక్ష...

**గర్భిణీ స్త్రీలు ఆపరేషన్ చేసుకున్న వారి ప్రయాణం వేదనకరం**



**మహబూబాబాద్, ప్రతినిధి, కేసముద్రం,ఆగస్టు. 20, తరంగాలు:** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని చైతన్య నగర్ కాలని కి చెందిన వల్లందాస్ సతీష్ గత కొన్ని సంవత్సరాలుగా ఆటో తోలుతూ జీవనం సాగిస్తుండగా, స్థానిక రోడ్లు అంబేద్కర్ సెంటర్ నుండి విలేజి దర్గా వరకు గుంతలతో ఇబ్బందిగా ఉండటంతో తన ఆటోలో వచ్చే గర్భిణి స్త్రీలు ఆపరేషన్ చేసుకున్నారు వృద్ధులు నాన్న ఇబ్బంది పడుతున్నారని ఆవేదనకు గురైన సతీష్ రోడ్లు వెంటనే మరమ్మత్తులు చేయాలని, గుంతలు అన్నిటినీ పూరిపించాలని,ఒకరోజు నిరాహార దీక్ష చేస్తూ, కలెక్టర్ కి విన్నవించు కున్నాడు వివిధ సంఘాల వారు మహిళలు వృద్ధులు వాహనదారులు కూడా సతీష్ చేసిన పని అభినందించారు,,,,

# ఉపాధ్యాయులు బోధన పద్ధతిని మార్చుకోవాలి







**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ ప్రతినిధి,20 ఆగస్టు,తరంగాలు:** ఉపాధ్యాయులు బోధన పద్ధతిని మార్చుకొని విద్యార్థులకు మెరుగైన విద్య బోధించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.బుధవారం వరంగల్ నగరంలోని సుందరయ్య నగర్ జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు.సుందరయ్య నగర్ జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుల విద్యార్థుల ఎఫ్ ఆర్ సి హాజరును పరిశీలించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థుల తెలుగు ఇంగ్లీష్ హిందీ భాషల పఠన సామర్థ్యాన్ని కలెక్టర్ పరిశీలించి, విద్యార్థులు సక్రమంగా చదవకపోవడంపై సంబంధిత ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బోధన పద్ధతులను మార్చుకోవాలని, అందుకుగాను ఉపాధ్యాయులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలో వసతులు, విద్యార్థుల ఆహార మెను, వంటగదిని పరిశీలించారు.రోజువారి మెనూ పక్కగా అమలు చేయాలన్నారు.విద్యార్థుల నుండి భోజనం నాణ్యత పై ఫీడ్బ్యాక్ తీసుకొని వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా మెనూ పక్కగా అమలు చేయాలన్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలని,అందరూ విద్యార్థులు యూనిఫామ్ ధరించి పాఠశాలకు వచ్చేలా చూడాలని ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించారు. అధికారులచే నిరంతరం ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని ఏదైనా లోపం వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న రెండు గదుల మరమ్మతులకు చర్యలు చేపట్టాలని డీఈఓ ను ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, డీఈఓ జ్ఞానేశ్వర్, తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# సాంకేతిక విప్లవ నిర్మాత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ

**కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు**



**తొర్రూరు, ఆగస్టు 20,తరంగాలు:** సాంకేతిక విప్లవ నిర్మాత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ నాయకులు అన్నారు.బుధవారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశంలో సాంకేతిక విప్లవ నిర్మాత అని,ఐటీ రంగ వృద్ధికి బాటలు వేశారని కొనియాడారు. దేశానికి సుస్థిర పాలన అందించి ఆదర్శంగా నిలిచాడని తెలిపారు.గ్రామీణ అభివృద్ధి, విద్య, ఆరోగ్య రంగాల్లో ఆయన అమలు చేసిన పథకాలు దేశానికే మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించిన రాజీవ్ గాంధీ గ్రామపంచాయతీ వ్యవస్థను బలపరిచారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య, చాపల బాపురెడ్డి, గంజి విజయపాల్ రెడ్డి,ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి,కంచర్ల వెంకట చారి,యూత్ పట్టణ అధ్యక్షుడు బసనబోయిన మహేష్ యాదవ్,నాయకులు జలకం శ్రీనివాస్, సొంటి రెడ్డి భాస్కర్ రెడ్డి,కల్లూరి కుశాల్, ముద్దసాని సురేష్, జంజీరాల మనోహర్, జలీల్, వెలుగు మహేశ్వరి, పంజా కల్పన,బిజ్జాల అనిల్, జలగం వెంకన్న,యశోద, మహంకాల దుర్గేష్, జాటోత్ రమేష్ నాయక్, నడిగడ్డ మధు, నడిగడ్డ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పడకేసిన పారిశుధ్యం,మురికి కాలువ లేక ఎక్కడ పడితే అక్కడ నీరు

**పారిశుధాన్ని పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులు**

**సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం**





**జఫర్గడ్ ప్రతినిధి,ఆగష్టు 20, (తరంగాలు):** జఫర్గడ్ గ్రామంలోని అనుబంధ గ్రామం వడ్డే గూడెం, జఫర్ గడ్ పారిశుద్యం, మురికి కాలువ నీరు ఎక్కడ పడితే అక్కడే ఉండి, ఈకల దోమల వల్ల గ్రామ ప్రజలకు సీజనల్ వ్యాధి వచ్చే ప్రమాదం ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కాట సుధాకర్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్ లిస్ట్ జఫర్ గడ్ టౌన్ శాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో పేరుకపోయిన అంతర్గత రోడ్లు పారిశుధ్యం పై, రెండవ రోజు సర్వే , పరిశీలన వడ్డే గూడెంలో 8.9.10.11. 12. 13.14. వార్డులలో సర్వే చేయడం జరిగింది . మాట్లాడుతూ కాలవల నిర్మాణం లేకపోవడంతో నీరు ఎక్కడికక్కడ నిలిచిపోయి, నిలిచిన నీరులలో దోమలు ఈగల వాలి గ్రామ ప్రజలకు సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని అన్నారు. వెంటనే కాల్వల నిర్మించి రోడ్లపై నీరు రాకుండా అరికట్టాలని అన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం ఉండి, నీరు నిలవడంతో ఈగలు దోమలు ఉన్నాయి అన్నారు. దీంతో ప్రజలకు వ్యాధుల బారిన పడే అవకాశం ఉన్నది. వెంటనే గ్రామపంచాయతీ సిబ్బంది అధికారులు కలగజేసుకొని పారిశుధ్యన్ని క్లియర్ చేయాలని అన్నారు. వీరి వీరిగా మొలచిన పిచ్చి మొక్కలను, ఎక్కడపడితే అక్కడ ఉన్న చెత్తాచెదారాన్ని వెంటనే క్లియర్ చేయాలని హెచ్చరించారు. వర్షపు నీరుతో గుంతలలో నీరు చేరిన, పురుగులు, దోమలతో గ్రామ వీధులు అధ్వానంగా ఉన్నాయి. వెంటనే వాటిని గుంటలను పూడ్చాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు నల్లతీగల శ్రీను ,జఫర్గడ్ టౌన్ కార్యదర్శి సాగి నరసింహ ,వడ్డే గూడెం కార్యదర్శి తాటికాయల రేణుక ,బంగారు చిరంజీవి ,యల్మకంటి సుధాకర్, ఎండి అప్సర్ ,ఎండి అలీమ్ ,వెంకటేష్, బాబు, బొడ్డు సమ్మయ్య, వీరితోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు





**పాలేరు ఆర్సీ,20ఆగస్టు (తరంగాలు )** దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 81వ జయంతిని పురస్కరించుకుని బుధవారం మండల పరిధిలోని గోల్ తండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలు వేసి ,రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు షేక్ కరీం , వయాజీ సర్పంచ్ బానోత్ అనిల్, మాట్లాడుతూ భారతదేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి అని, నవ భారత నిర్మాత అని పేర్కొంటూ..నేటి యువత ఆయన మార్గదర్శ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ మదర్ రియల్ ఎస్టేట్ షేక్ సైదా షేక్ నజీర్ ,షేక్ యాకూబ్ ,షేక్ సైదా, మహమ్మద్ వలి ,షేక్ మదర్ సయ్యద్, అక్రమ్ షేక్ నాగుల్ మీరా గోల్ తండా జింకల గూడెం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

జాతీయ దిన పత్రిక
తరంగాలు
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper


# ఘనంగా మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**-బోనకల్ మండల కాంగ్రెస్ నాయకులు బిపి.నాయక్,తోటపల్లి స్వామి**

**ఖమ్మం జిల్లా బ్యూరో/ఆగస్టు20(తరంగాలు) ఖమ్మం:**
బోనకల్ :భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తోటపల్లి స్వామి ఆధ్వర్యంలో పలు స్మారక,సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ముందుగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ స్మారక సభను నిర్వహించి,రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్,నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి రమా చేబ్రోలు లు పాల్గొన్నారు.అనంతరం రాజీవ్ మహావృక్షం పేరిట స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో మొక్కలను నాటారు.అనంతరం రాజీవ్ యువనేస్తం పేరిట స్థానిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన మరియు వకృతం డిబేట్ కార్యక్రమాలు నిర్వహించి బహుమతి ప్రధానోత్సవంతో



అభినందన సర్టిఫికెట్లను అందించారు.ఈ సందర్భంగా బీపీ నాయక్, రమా లు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారతదేశ అనేక నూతన సంస్కరణలకు మారుపేరని,వారి హయాంలోనే సమాచార సాంకేతికత,టెలికాన్ విప్లవాన్ని,సరికొత్త విదేశాంగ విధానం,శాంతి ఒప్పందాలను,పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసిన విధానాన్ని,నూతన ఆర్థిక సంస్కరణలను ప్రోత్సహించి బ్యాంకింగ్ రంగంలో కంప్యూటర్ ప్రోత్సహించారని,నూతన విద్యా సంస్కరణలో తీసుకొచ్చి నవోదయ విద్యాలయాల స్థాపనను గ్రామీణ ప్రాంతాలలో ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన విద్యను రాజీవ్ గాంధీ అందించారని అన్నారు.అలాగే పర్యావరణ పరిరక్షణ



సైన్స్ అండ్ టెక్నాలజీ అన్ని రంగాల్లో భారతదేశాన్ని అగ్రగామిగా రాజీవ్ గాంధీ నిలబెట్టారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గాంధీపథం నాయకులు పాసంగులపాటి కోటేశ్వరరావు,మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమరేసి ప్రమీల,శివాలయ ఆలయ కమిటీ చైర్మన్ యార్లగడ్డ శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మరీదు శ్రీనివాసరావు,యార్లగడ్డ కృష్ణయ్య,రామాచారి,మాజీ వార్డు సభ్యురాలు అంతోటి జయకుమారి,అరుణ్ ,గ్రామశాఖ ఉపాధ్యక్షులు బానోతు జ్వాలా,ప్రధాన కార్యదర్శి గుగులోతు వేణు,భూక్యా రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్ట్ 22న పనుల జాతర 2025 ప్రారంభం

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-20 మండలాల్లోని 571 గ్రామాలలో ఒకే రోజు పనుల జాతర నిర్వహణ**
**-పనుల జాతర 2025 పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం జిల్లా బ్యూరో/ఆగస్టు 20(తరంగాలు) ఖమ్మం:**
ఆగస్టు 22న పనుల జాతర 2025 కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ,తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో పూర్తి అయిన పనులకు ప్రారంభోత్సవం, క్రొత్త పనులకు భూమి పూజ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టుటకు గాను"పనుల జాతర 2025" ను నిర్వహించుటకు పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.ఖమ్మం జిల్లాలోని 20 మండలాల పరిధిలోని



571 గ్రామాలలో ఆగస్టు 22న"పనుల జాతర-2025"నిర్వహించుటకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసిందని తెలిపారు.ఉపాధి హామీ పథకం,ఆర్.డబ్ల్యూ.యస్,పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, స్వచ్ఛభారత్ వంటి విభాగాలలో చేపట్టిన, చేపట్టనున్న పనులకు ఈ సందర్భంగా ప్రారంభోత్సవాలు, భూమి పూజలు నిర్వహించనున్నామని అన్నారు.పనుల జాతర కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ఆయా నియోజక వర్గాల పరిధిలో పాల్గొంటారని అన్నారు.నూతన గ్రామ పంచాయతీ భవనాలు,అంగన్వాడీ భవనాలు,స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) ద్వారా చేపట్టిన సెగ్రిగేషన్ షెడ్,కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్,"ఇందిరా మహిళా శక్తి-ఉపాధి భరోసా"క్రింద వ్యక్తిగత ఆస్తుల కల్పన పనులు పశువుల కొట్టం,కోళ్ళ,గొర్రెల షెడ్,పండ్ల తోటలు,వానపాముల ఎరువుల తయారీ,అజోలా పిట్ నిర్మాణం,జలనిధి క్రింద వాన నీటి సంరక్షణ-భూగర్భ జలాలు పెంచే ఫారమ్ పాండ్స్, ఊట కుంటలు వంటి పనులకు ప్రారంభోత్సవాలు,భూమి పూజలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని తెలిపారు.ఉపాధి హామీ పథకంలో ఎక్కువ రోజులు పని చేసిన కూలీలను, దివ్యాంగులను,పారిశుధ్య కార్మికులను,హరిత సంరక్షకు లను ఈ సందర్భంగా సన్మానిస్తామని, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి విభాగాల అధికారులు అనగా ఉపాధి హామీ, స్వచ్ఛభారత్, ఆర్.డబ్ల్యూ.యస్,పంచాయతీ రాజ్-ఇంజనీరింగ్,వాటర్ షెడ్ వంటి అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# 9 ఫర్టిలైజర్ షాపుల లైసెన్సులు రద్దు

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల**

**మహబూబాబాద్,ప్రతినిధి, ఆగస్టు.20, తరంగాలు:**
జిల్లాలో యూరియా కొరతను అధిగమించేందుకు వ్యవసాయ రెవెన్యూ పోలీస్ శాఖల సంయుక్త తనిఖీలలో భాగంగా అన్ని మండలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీల పంపిణీ అవుతున్న యూరియా నిల్వలను పకడ్బందీగా రైతులకు పంపిణీ చేయడానికి జిల్లా యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుందనీ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల అన్నారు.జిల్లాలోని ప్రైవేటు డీలర్ల యొక్క ఎరువుల నిలువలు యూరియా అమ్మకాలు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ ప్రైవేటు డీలర్ల ద్వారా వీరి నుండి వచ్చిన యూరియా నిలువలను కూడా వ్యవసాయ, పోలీస్, రెవెన్యూ, సంబంధిత టాస్క్ ఫోర్స్, సిబ్బంది ద్వారా నిత్యం పర్యవేక్షిస్తూ రైతులకు యూరియాను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు,




జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండలాల ఎరువుల దుకాణాలను టాస్క్ ఫోర్స్ టీములు ముమ్మరంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని, ప్రభుత్వ ఎరువుల నియంత్రణ చట్టం 1985ను అతిక్రమించి ఎరువుల వ్యాపారం నిర్వహిస్తున్న జిల్లాలోని డోర్నకల్ 3, కురవి 2, మరిపెడ 1, చిన్న గూడూరు 1, నెల్లికుదురు 1, మహబూబాబాద్ 1, మొత్తం (9) ఎరువుల దుకాణదారుల లైసెన్సులను తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని, ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా వ్యాపారం నిర్వహిస్తున్న సలార్ తండా లోని ఒక షాప్ ఈశ్వరి ట్రేడర్స్ యజమానులకు షోకాజ్ మెమోలు ఇవ్వడం అయిందని వ్యవసాయ శాఖ అధికారిని ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా ప్రైవేటు ఎరువుల డీలర్స్ వారికి వచ్చే యూరియా, ఇతర ఎరువుల నిల్వలను పకడ్బందీగా స్టాక్ రిజిస్టర్లలో ఈపాస్ మిషన్లలో, పొందుపరిచి బిల్లుల రూపంలో రైతులకు ప్రతి భస్త అందించాలని, ఆదేశిస్తూ నిబంధనలు పాటించని ప్రైవేటు డీలర్లను వారి లైసెన్సులను రద్దు చేస్తామని అలాగే వారిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని తెలిపారు.

# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి**

**గణపురం ఆగస్టు 20 తరంగాలు:**
మండలంలో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మొరంచ వెంబడి నీట మునిగిన వరి పొలాలను అంచనావేసి రైతులకు నష్టపరిహారం అందించాలని గణపురం మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరి



పంటలు పూర్తిగా దెబ్బతిందని పొలాల్లో ఇసుక మేటలు పెట్టాయని పత్తి పంట నష్టం జరిగిందని పంట నష్టం విషయంలో ప్రభుత్వం స్పందించి వ్యవసాయ శాఖ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నష్టం అంచనా వేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి, జిల్లా అధికారులకు పూర్ణచంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. గ్రామపంచాయతీలో పాలకవర్గాలు లేక వర్షాల కారణంగా దోమల నివారణలో జాప్యం జరుగుతుందని అధికారులు వెంటనే స్పందించి పరిశుభ్రత చర్యలు చేపట్టాలని కోరారు.

# విద్యార్థులకు టై, బెల్ట్, ఐడీ కార్డులు అందజేత..

**- దాతలు సహకరించాలని ఎంఈవో పిలుపు**



**పాలేరు ఆర్సీ,20 ఆగస్టు ( తరంగాలు) :**
కూసుమంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు గ్రామంలోని దాతలు సహకరించి వారి ఉన్నతికి పాటుపడాలని మండల విద్యాశాఖాధికారి రామాచారి అన్నారు. బుధవారం మండలంలోని ముత్యాలగూడెం ప్రాథమికోన్నతపాఠశాలలో విద్యార్థులకు దాతలు శీగ వృశాలి, తల్లిదండ్రులు సూరి, స్వాతిలు విద్యార్థులకు టై, బెల్ట్, ఐడీకార్డులను వితరణగా అందజేశారు. పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎంఈవో బీవీ రామాచారి ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం దాతలు సహకరించాలన్నారు. ప్రభుత్వం చేసే దానికి, గ్రామస్తులు ముందుకు వచ్చి పాఠశాల ఉన్నతికి సహకరించాలని సూచించారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు. భవిష్యత్తులో విద్యార్థుల ఉన్నతికోసం ఇంకా సహాయసహకారాలు అందించాలని కోరారు. అనంతరం విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం పరిశీలించి సిబ్బందికి పరిశుభ్రత పాటిస్తూ భోజనం వడ్డించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రామాచారితో పాటు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసాచారి, దాత తండ్రి పెద్ది మల్లయ్య, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ప్రజా సమస్యలను పరిష్కరించాలి



**పాలేరు ఆర్సీ,20ఆగస్టు (తరంగాలు)**
తిరుమలయపాలెం మండల కేంద్రంలో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సిపిఎం శాఖ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి కి వినతి అందజేశారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలో రాత్రి వేళలో వీధిలైట్లు వెలగక ఇబ్బంది పడుతున్నారని, సైడ్ డ్రైన్స్ మురుగు కాలువలు తీయాలని వర్షం వస్తే నీళ్లు ఆగి గుంటలో నిలిచిపోతున్నాయని, ఆర్ అండ్ బి రోడ్ నుంచి సబ్ స్టేషన్ లోకి వెళ్లే దారి, పక్కన దారిలో రోడ్డు గుంటల బడి బురద మయంగా మారిందని అటువైపు నడిచే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణ గురవుతున్న భూములను కాపాడాలని ,బ్లీచింగ్ చెల్లి దోమల మందు కొట్టి నివారించాలని, వ్యాధుల నుండి ప్రజలను రక్షించాలని మండల కేంద్రం సెంటర్లో హైమాస్ లైట్ ఏర్పాటు చేయాలని ,వీధిలైట్లు లేక రాత్రి వేళల్లో రోడ్లమీద యాక్సిడెంట్లు జరుగుతున్నాయని, గ్రామ సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేనియెడల భవిష్యత్తులో ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ మండల కేంద్రంలో రాత్రి వేళల్లో పెద్ద లైట్లు హైమాస్ లైట్ లేవపోవడం వల్ల చీకటిగా ఉంటూ డ్యూటీలో వచ్చేటువంటి హాస్పిటల్స్ సిబ్బంది మరియు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సెంటర్లో పెద్దలైట్లు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సెంట్రల్ లైటింగ్ కోసం అనేకసార్లు డిమాండ్ చేస్తున్న పరిష్కారం కావటం లేదని, పబ్లిక్ టాయిలెట్ మంజూరైనప్పటికీ వాటిని నిర్మించకపోవడం న్యాయమని ఒక సమస్యలు పరిష్కారంగా పోతే భవిష్యత్తులో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి నెరుసుల వెంకటేష్, మద్దినేని శ్రీనివాస్, విప్పల నవీన్, కొమ్ము నాగేశ్వరరావు, బొజ్జ ముత్తయ్య, నేలమడుగు పుల్లయ్య, పోలే బోయిన ముత్తయ్య, స్వాతి,ముత్యం, తదితరులు పాల్గొన్నారు

# హోంగార్డు ఉపేందర్ చికిత్సకు రూ.లక్ష అందజేసిన పోలీస్ స్టేషన్ సిబ్బంది

**పాలేరు ఆర్సీ,20ఆగస్టు (తరంగాలు )**
ఇటీవల తిరుమలాయపాలెం హెచ్ పి పెట్రోల్ బంకు సమీపంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి .హైదరాబాదులో చికిత్స పొందుతున్న గుగులోత్ ఉపేందర్ హోంగార్డు డ్రైవర్ కు, తిరుమలాయపాలెం



పోలీస్ స్టేషన్ సిబ్బంది వైద్య ఖర్చుల నిమిత్తం తిరుమలాయపాలెం ఎస్ ఐ కూచిపూడి జగదీష్, ఆధ్వర్యంలో ఇంటిలిజెన్స్ ఏఎస్ఐ నరసింహారెడ్డి , కానిస్టేబుల్ వీరస్వామి , హైదరాబాద్ యశోద ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి వైద్య చికిత్స కొరకు ఒక లక్ష రూపాయలు నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఉపేందర్ సతీమణి తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

జాతీయ దిన పత్రిక తరంగాలు RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

## జిల్లా క్విజ్ పోటీలో కూసుమంచి ప్రభుత్వ జూనియర్ కాలేజీకి ద్వితీయ బహుమతి..




**పాలేరు ఆర్సీ,20 ఆగస్టు (తరంగాలు).** జిల్లాలోని ఇరవై ఒక్క ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు తెలంగాణ రాష్ట్ర ఎడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన, జిల్లా క్విజ్ పోటీలో కూసుమంచి ప్రభుత్వ జూనియర్ కాలేజీ ద్వితీయ బహుమతిని బుధవారం అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కాలేజీ ప్రిన్సిపల్ వీరభద్రం పర్యవేక్షణలో అధ్యాపకులు,ఈ పోటీల్లో విద్యార్థులు అంతోటి కోమలి, రాము, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, విద్యార్థుల మేధాశక్తిని పెంపొందించుటకు ఇలాంటి క్విజ్ పోటీలు ఉపయోగ పడతాయని, భవిష్యత్తులో మరిన్ని పోటీలో పాల్గొనాలని ఆయన పేర్కొన్నారు.

## బ్లాక్ డే ను విజయవంతం చేయాలి



**గణపురం ఆగస్టు 20 తరంగాలు:** ఆగస్టు 23 న నిర్వహించే బ్లాక్ డే ను విజయవంతం చేయాలని
టీ ఎస్ సీపీ ఎస్ఈ యు భూపాలపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దిల్షాద్ శివ కృష్ణ లు బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు ఆగస్టు 23 న గణపురం ప్రధాన కూడలిలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి, తెలంగాణ రాష్ట్రంలోని దాదాపు రెండు లక్షల 50 వేల మంది ఉద్యోగ ఉపాధ్యాయులకు సిపిఎస్ విధానాన్ని అమలు చేసి, ఆర్థిక సామాజిక భద్రత లేకుండా చేయడానికి, బిఆర్ఎస్ ప్రభుత్వ ఉత్తర్వులు జీవో నెంబర్ 28 జారీ చేసిన రోజును బ్లాక్ డేలి గా పరిగణిస్తూ కేసిఆర్ ఇచ్చిన ఉత్తర్వుల పత్రాలను దహనం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ లోకం పెద్ద ఎత్తున పాల్గొనాలని వారి విజ్ఞప్తి చేశారు.

## నూతన సీఐని కలిసిన బీజేపీ నేతలు




**గణపురం ఆగస్టు 20 తరంగాలు:** గణపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కరుణాకర్ రావును బుధవారం బిజెపి మండల శాఖ అధ్యక్షులు ఊర నవీన్ రావు ఆధ్వర్యంలో మండల బిజెపి నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐని శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు సోమ దామోదర్, దుగ్గిశెట్టి పున్నం చందర్, మహిళా నాయకురాలు బొల్లం అరుణ, మండల ప్రధాన కార్యదర్శి చెలమల ప్రవీణ్, కోశాధికారి వడ్డెం రాజశేఖర్, బిల్లా దేవేందర్, రేపాక సంతోష్, భూక్యా హరిలాల్, దూడపాక సతీష్, సందీప్, దూడపాక రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రం మండల కౌండిన్య గౌడ సంఘం అధ్యక్షులుగా రడం వెంకన్న ప్రధాన కార్యదర్శిగా మోడెం రవీందర్ గౌడ్



**మహబూబాబాద్,ప్రతినిధి, కేసముద్రం,ఆగస్టు. 20, తరంగాలు:** కౌండిన్య గౌడ సంక్షేమ సంఘం కేసముద్రం మండల సభ్యులు సంఘం యొక్క 18వ, వార్షిక సర్వసభ్య సమావేశం బుధవారంనిర్వహించుకున్నారు అనంతరం నూతన కమిటీని ఎన్నుకోగా రడం వెంకన్న ( మాజీ సర్పంచ్)ని సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోగా, ప్రధాన కార్యదర్శిగా మోడెం రవీందర్ గౌడ్ ను ,బండారు విజేందర్ నుకోశాధికారిగా,ఉపాధ్యక్షులుగా పెద్దగాని రాము,చీకటి వెంకట్రాం నరసయ్య,మాచర్ల నవీన్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో గౌడ సంఘం సభ్యులు కన్నె యాకయ్య గౌడ్, చిలువేరు సమ్మయ్య గౌడ్, చిర్రా ఏకాంతం గౌడ్, బండారి దయాకర్ గౌడ్, కౌండిన్య గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రవి రాథోడ్





**మహబూబాబాద్,ప్రతినిధి, కేసముద్రం,ఇనుగుర్తి, ఆగస్ట్. 20, తరంగాలు:** బుధవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. రవి రాథోడ్ కేసముద్రం, ఇనుగుర్తి మండలాల పరిధిలోని కొరుకొండపల్లి గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని పి హెచ్ సి ఇనుగుర్తి పరిధి మరియు ధనసరి గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని బి హెచ్ సి కేసముద్రం పరిధి సందర్శించారు. ఈ సందర్శనలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఆరోగ్య సిబ్బందితో సమీక్ష నిర్వహించి ముఖ్యమైన సూచనలు ఇచ్చారు. ప్రత్యేకంగా ప్రస్తుత కాలంలో వ్యాప్తి చెందే సీజనల్ వ్యాధులపై గ్రామ ప్రజల్లో అవగాహన కల్పించాలని, వర్షాభావ పరిస్థితుల్లో వైద్య సిబ్బంది స్థానికంగా ఉంటూ ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. ఎవరైనా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే అలాంటి వారిపై చర్యలు తప్పవన్నారు. అవసరమైతే గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని, ప్రతికార్యక్రమానికిసంబంధించిన రికార్డులను సమగ్రంగా, క్రమబద్ధంగా నిర్వహించాలని ఆదేశించారు. మాతా శిశు సంరక్షణ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీల నమోదు 12 వారాల్లో జరగాలని, సాధారణ ప్రసవాలు అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరిగేలా పర్యవేక్షించాలన్నారు , ఎవరైనా అబార్షన్లు ప్రోత్సహిస్తే అలాంటి వారి సమాచారాన్ని ప్రభుత్వ వైద్యులకు అందించాలన్నారు. సిజేరియన్ ఆపరేషన్లను తగ్గించాలని,పిల్లలకు వంద శాతం వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలని, అసంక్రమిత వ్యాధులైన బిపి షుగర్, క్యాన్సర్ వ్యాధులు నిర్ధారణ 30 సంవత్సరములు పైబడిన వారందరినీ పరీక్షించాలని, రెండు వారాలకు పైన దగ్గుతో బాధపడుతున్న వ్యక్తులకు తెమడ పరీక్షలు చేయాలని , టెలి మెడిసిన్ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ నంబి కిషోర్, డిప్యూటీ డెమో ప్రసాద్, సి హెచ్ ఓ సాజిద్, హెచ్ ఈ ఓ లోక్య, యం ఎల్. హెచ్ పి లు, ఆరోగ్య సిబ్బంది , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ లబ్ధిదారులకు ఓసీ త్రీ మట్టిని ఉంచితంగా అందించాలి

**-బీజేపీ మండల అధ్యక్షుడు ఊర నవీన్ రావు**
**- ఎంపీడీవోకు వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు**



**గణపురం ఆగస్టు 20, తరంగాలు** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఓసీ త్రీ మట్టిని ఉంచితంగా అందించాలని బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు ఊర నవీన్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎల్ భాస్కర్ కు స్థానిక బీజేపీ నాయకులతో కలిసి ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపురం మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో అర్హులైన లబ్దిదారులు ఇండ్లు నిర్మించుకుంటున్నారు. గృహ నిర్మాణాలకు మట్టి తప్పనిసరి అవసరం ఏర్పడుతుందని, కానీ ఆయా గ్రామ పంచాయతీల్లో మట్టి లభ్యత లేకపోవడం, ఉన్న ప్రాంతంలో మట్టి తీసేందుకు ఇరిగేషన్, రెవెన్యూ శాఖ నుండి అనుమతి లేకపోవడంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండలంలోని 17 గ్రామపంచాయితీల్లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడానికి లబ్ధిదారులకు ఆయా గ్రామ పరిధిలో మట్టి లభ్యత లేకపోవడం వల్ల సింగరేణి ఓసీ త్రీ మట్టిని సింగరేణి అధికారులతో మాట్లాడి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉచితంగా ఇప్పించాలని ఎంపీడీవో కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు సోమ దామోదర్, దుగ్గిశెట్టి పున్నం చందర్, మహిళా నాయకురాలు బొల్లం అరుణ, మండల ప్రధాన కార్యదర్శి చెలమల ప్రవీణ్, కోశాధికారి వడ్డెం రాజశేఖర్, బిల్లా దేవేందర్, రేపాక సంతోష్, భూక్యా హరిలాల్, దూడపాక సతీష్, సందీప్, దూడపాక రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక యూరియా బస్తా ఇవ్వండి సార్... అంటూ పిఎసిఎస్ సిబ్బంది కాళ్లు పట్టుకున్న రైతులు

**తొర్రూరులో యూరియా కోసం రైతుల తంటాలు**
**పోలీసుల బందోబస్తులో ఎరువుల పంపిణీ**







**తొర్రూర్ ఆగస్టు 20 తరంగాలు...** వానాకాలం పంటల కోసం అత్యవసరమైన యూరియా ఎరువు కోసం రైతులు తొర్రూరులో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం తెల్లవారుజామునే అమ్మపురం రోడ్డులోని పిఏసిఎస్ భవనం ఎదుట రైతులు క్యూ కట్టారు. గంటల తరబడి ఎదురు చూసినా... ఒక్కో బస్తా కూడా దొరకని పరిస్థితి. రెండు బస్తాలు యూరియా తీసుకోవాలంటే నానో లింక్ తప్పనిసరి అని పెట్టిన నిబంధన రైతుల ఆగ్రహానికి కారణమైంది.

**ఒక బస్తా ఎరువు ఇవ్వండి సార్... అంటూ కాళ్లు పట్టుకున్న రైతులు**

ఒక బస్తా ఎరువు ఇవ్వని అంటూ పిఏసిఎస్ అధికారుల కాళ్లు మొక్కుతున్న రైతులు మనసు పెట్టి పంట పండించే రైతు... ఎరువు కోసం ఇంత అవమానం పడాలా..? అంటూ అక్కడున్న వారు ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో అందించకపోవడం వల్ల రైతులకు ఇబ్బందులకు గురవుతున్నారు.

**కాంగ్రెస్ పాలనలో రైతుల దుస్థితి**

రైతులు మండిపడుతూ...ఉదయం నుండి సాయంత్రం వరకు క్యూల్లో నిలబడి చివరికి రెండు సంచులు మాత్రమే ఇస్తున్నారు. మిగతా అవసరాలు ఎక్కడి నుంచి తీర్చుకోవాలి..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలోనే రైతులపై ఇంతటి దౌర్జన్యం జరుగుతోందని ఆరోపించారు.ముందుగానే సరిపడా యూరియా నిల్వలు చేయకపోవడమే ఈ గందరగోళానికి కారణమని రైతులు విరుచుకుపడ్డారు. పోలీసుల బందోబస్తులో ఎరువులు పంచడం రైతులకు మరింత అవమానం కలిగించిందని స్థానికులు మండిపడ్డారు.

# రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివి

**మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్**




**వర్ధన్నపేట ప్రతినిధి, ఆగస్టు 20,తరంగాలు :** ప్రధాన మంత్రిగా రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్ అన్నారు.బుధవారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్ రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ చిన్నతనంలో ప్రధాని బాధ్య తలు చేపట్టిన ఆయన శాస్త్ర, సాంకేతిక రంగంలో దేశాన్ని ముందుకు నడిపించారన్నారు. యువతకు 18 ఏళ్లకే ఓటుహక్కును కల్పించిన ఘనత రాజీవ్‌దేనని అన్నారు. ఇందిరాగాంధీ కుటుంబం మొత్తం దేశానికి, దేశ ప్రజల సేవలకే అంకితమైందన్నారు. ప్రధానిగా రాజీవ్‌గాంధీ అనేక సంస్కరణలు తెచ్చి దేశాన్ని అభివృద్ధి చేశారన్నారు. ఊపిరి ఉన్నంత వరకు దేశం కోసం పరితపించిన అవిశ్రాంత వీరుడు, నిరుపేదలకు ఆపద్బాంధవుడు రాజీవ్‌గాంధీ అని కొనియాడారు. దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని కొనియాడారు. ఆయన ఆశయసాధనకు ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గడ్డం సమ్మయ్య, మైదం బుచ్చిమల్లు, తాటికాయల రాములు, జోగుల పరుశరాములు, ఏలియా, దీకొండ ఉపేందర్, ఎద్దు రాజేంద్రప్రసాద్ తదితరులు ఉన్నారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# యూరియా సక్రమ పంపిణీకి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలి






**జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదు**
**జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు కేటాయింపు**
**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ ప్రతినిధి, 20 ఆగస్టు, తరంగాలు:** జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదని, యూరియా సక్రమ పంపిణీకి ప్రణాళిక బద్ధంగాచర్యలు తీసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.
బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారదజిల్లా అధికారులు, వ్యవసాయ అధికారులు, ఎరువుల కంపెనీల ప్రతినిధులు, డీలర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యూరియాను జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు అవసరం మేరకు కేటాయించడం జరిగిందన్నారు.
యూరియా సక్రమంగా పంపిణీలో వివిధ ఎరువుల కంపెనీల ప్రతినిధులు, ఎరువుల డీలర్లు సహకరించాలని కలెక్టర్ కోరారు.రెవెన్యూ పోలీస్ వ్యవసాయ శాఖల అధికారులు సమన్వయంతో సక్రమ పంపిణీ జరిగేలా చూడాలని, పంపిణీలో ఎలాంటి అక్రమాలు చోటు చేసుకోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ముఖ్యంగా వ్యవసాయ అధికారులపై గురుతరమైన బాధ్యత ఉందన్నారు. ఉన్న యూరియా నిల్వలను నిజాయితీగా అవసరం ఉన్న రైతులకే పంపిణీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు అనవసరంగా యూరియాను నిల్వ ఉంచుకో వద్దని అవసరం ఉంటేనే యూరియాను తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కేంద్రాల వద్ద ఎక్కువమంది రైతులు గుమ్మి గుడి ఉండకుండా ప్రణాళిక బద్ధంగా ప్రతిరోజు ప్రతి మండలంలో 3 గ్రామాల రైతులకు యూరియా అందించేలా ముందస్తుగా టోకెన్లు అందజేసి, యూరియా పంపిణీ సమయంలో రైతులకు పంటల ఆరోగ్య దీపిక కార్డులలో పంపిణీ చేసిన యూరియా వివరాలు నమోదు చేయాలన్నారు.
ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాల వద్ద ఎక్కువమంది రైతులు వస్తున్న నేపథ్యంలో వైద్యారోగ్య శాఖ ద్వారా ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. యూరియాకు బదులు నానో యూరియా యొక్క ప్రాముఖ్యతను వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. అందుకుగాను వివిధ ఎరువుల కంపెనీల ప్రతినిధులు, జిల్లాలోని 650 డీలర్ల వద్ద నానో యూరియా అందుబాటులో ఉంచుకుంటూ రైతులకు అవగాహన కల్పిస్తూ వినియోగించేలా ప్రోత్సహించాలన్నారు.ప్రగతిశీల రైతులకు నానో యూరియా లాభాల గురించి వివరిస్తూ వారి ద్వారా సామాన్య రైతులలో నానో యూరియా వాడకం పై చైతన్యం కల్పించాలన్నారు.
యూరియా సక్రమ సరఫరా లో భాగంగా అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, ముఖ్యంగా యూరియా ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డి సి ఓ నీరజ, డిపిఓ కల్పన, డి ఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, వివిధ ఎరువుల కంపెనీల ప్రతినిధులు, ఎరువుల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలు

**దేశ అభివృద్ధి కోసం రాజీవ్ గాంధీ అనుసరించిన బాటలో పయనించేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముందుండాలి**
**కేసముద్రం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు**



**మహబూబాబాద్,ప్రతినిధి, కేసముద్రం,ఆగస్టు.20, తరంగాలు:** నవ భారత నిర్మాత మాజీ ప్రధాని భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం రోజున కేసముద్రం మండల కేంద్రంలో గాంధీ సెంటర్ నందు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసినివాళులర్పించిన కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు మహబూబాబాద్ జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి పిసిసి మెంబర్ దశ్రు నాయక్ ఈ సందర్భంగా నాగేశ్వర్ రావు మాట్లాడుతూ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని దేశంలో ప్రవేశపెట్టి ఎంతో మంది యువతకు ఉపాధి కల్పన దేశ అభివృద్ధిలో కీలక పాత్ర వహించారని అన్నారు. అలాగే గ్రామపంచాయతీలకు నేరుగా కేంద్రం నుండి నిధులను పంపిణీ చేసి గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని చెప్పారు రాజీవ్ గాంధీ యువతకు ఐకాన్ అని కొనియాడారు ఆయన ఆశయాలను పునికి పుచ్చుకున్న రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ముందున్న కర్తవ్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఎండీ ఆయుబ్ ఖాన్ చింతకుంట్ల యాదగిరి నాయకులు దామరకొండ ప్రవీణ్ వేముల శ్రీనివాస్ రెడ్డి మాజీ ఉప సర్పంచ్ వెంకన్న గ్రామ పార్టీ అధ్యక్షులు పోలేపల్లి వెంకట్ రెడ్డి భెలియ భూలోక్ రెడ్డి పోకల శ్రీనివాస్ తరాల సుధాకర్ యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ ఎండీ రషీద్ ఖాన్ ఎండీ నవాజ్ అహ్మద్ మాజీ ఉప సర్పంచ్ రఫీ మాజీ వార్డు మెంబర్ బాలు నాయక్ సాంబయ్య అల్లం నిరంజన్ కనుకుల రాంబాబు నయీం తోట అఖిల్ ముజ్జు షేక్ కాత్రేవుల హరికృష్ణ ఎండీ సమీర్ ఎండీ అలీమ్ కొల్లూరి శ్రీనివాస్ వెలిశాల కమల్ బాల్మోహన్ బాధ్య నాయక్ సుందర్ వెంకన్న శ్రీను కళాధర్ సముద్రాలమహేష్ బోడా విక్కి కాత్రేవుల సతీష్ రాజేష్ పరకాల కుమార్ ఆగే చిన్న వెంకన్న,నూరోద్దీన్ విజేందర్ రెడ్డి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## తీన్మార్ మల్లన్నకి వినతిపత్రం సమర్పించిన

**ఎన్ హెచ్ ఎమ్ రాష్ట్ర డిప్యూటీ సెక్రెటరీ బాపు యాదవ్**
**510 జీవో వల్ల ఎన్ హెచ్ ఎమ్ ఉద్యోగులకి తీవ్ర అన్యాయం -జాతీయ ఆరోగ్య ఉద్యోగుల రాష్ట్ర నాయకులు దేవనబోయిన బాపు యాదవ్**



**మంచిర్యాల ప్రతినిధి,20 ఆగస్టు, తరంగాలు:** ఇటీవల వరంగల్, నల్గొండ, ఖమ్మం ఎమ్మెల్సీ అభ్యర్థి గా విజయం సాధించిన తీన్మార్ మల్లన్న మంచిర్యాల కి విచ్చేయగా అతనిని ఎన్ హెచ్ ఎమ్ ఉద్యోగ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారికి 510 జీవో వలన 4000 మందికి అన్యాయం జరిగినందుకు గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం 510 జీవోలో నష్టం చేసిందని తీన్మార్ మల్లన్న ఎన్ హెచ్ ఎం 510 జీవోలు లో 4 వేల ఉద్యోగుల అన్యాయం చేసిందని వారికి వెంటనే న్యాయం చేయాలని జాతీయ ఆరోగ్య మిషన్ కాంటాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ దేవనబోయిన బాపు యాదవ్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ మంచిర్యాల జిల్లా ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు..

## కుటుంబ సమేతంగాశ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఆచార్య వెలుదండ నిత్యానందరావు



వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 20,తరంగాలు : కుటుంబ సమేతంగా శ్రీ భద్రకాళి అమ్మవారిని ఆచార్య వెలుదండ నిత్యానందరావు దర్శించు కున్నారని శ్రీ భద్రకాళి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి రామల సునీత తెలిపారు.
హైదరాబాద్ సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం వైస్ చాన్స్ లర్,ఆచార్య వెలుదండ నిత్యానందరావు కుటుంబ సమేతంగా బుధవారం భద్రకాళి దేవాలయాన్ని సందర్శించారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అర్చకులు అమ్మవారి ఆశీర్వచనాలు అందజేసి తీర్థ ప్రసాదాలు ఇచ్చారు. ఆయన వెంట వరంగల్ జానపద గిరిజన విజ్ఞాన పీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న , అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీమంతుల దామోదర్, డాక్టర్ గంపా సతీష్,సునంద, ధర్మకర్త తౌనుపునూరి వీరన్న, ఓరుగంటి పూర్ణచందర్ తదితరులు ఉన్నారు.

## కలెక్టరేట్లో కాల్ సెంటర్ ఏర్పాటు

**-కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




18004253424 టోల్ ఫ్రీ, 0870-2530812 9154252936 ఫోన్ నెంబర్లకు సంప్రదించండి

**వరంగల్ ప్రతినిధి, 20 ఆగస్టు, తరంగాలు:** జిల్లాలో యూరియా కొనుగోలు, ఇతర సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన కాల్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సౌకర్యం ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ 18004253424 టోల్ ఫ్రీ నెంబర్,0870-2530812 9154252936 ఫోన్ నెంబర్లు జిల్లాలోని ప్రతి ఎరువుల విక్రయ దుకాణాల వద్ద ప్రదర్శించడం జరుగుతుందని, యూరియా కొనుగొలు ప్రక్రియ, ఇతర సమస్యలను పై నంబర్లకు సంప్రదించి పరిష్కరించుకోవాలని కలెక్టర్ కోరారు.

## సాంకేతిక విప్లవ నిర్మాత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ

**దేశ అభివృద్ధి కోసం రాజీవ్ గాంధీ అనుసరించిన బాటలో పయనించేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముందుండాలి**
**నర్సింహులపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జీనుకల రమేష్**



**నర్సింహలపేట, ఆగస్టు.20, తరంగాలు:** నవ భారత నిర్మాత మాజీ ప్రధాని భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం రోజున నర్సింహుల పేట మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ నందు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసినివాళులర్పించిన నర్సింహుల పేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జీనుకల రమేష్ సందర్భంగా మాట్లాడుతూ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని దేశంలో ప్రవేశపెట్టి ఎంతో మంది యువతకు ఉపాధి కల్పన దేశ అభివృద్ధిలో కీలక పాత్ర వహించారని అన్నారు. అలాగే గ్రామపంచాయతీలకు నేరుగా కేంద్రం నుండి నిధులను పంపిణీ చేసి గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని చెప్పారు రాజీవ్ గాంధీ యువతకు ఐకాన్ అని కొనియాడారు ఆయన ఆశయాలను పునికి పుచ్చుకున్న రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ముందున్న కర్తవ్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో అలవాల శ్రీనివాస్, మహబూబ్ ఖాన్, అశోక్ రెడ్డి, గుండగాని వెంకన్న,గాడిపెల్లి శ్రీను,దోమల యాదగిరి, కాస యాకన్నా, రేఖ అనిల్, కొండ్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి సురేష్, ఎల్లయ్య దేవేందర్ నరేష్ , తదితరులు పాల్గొన్నారు.

## యూఎస్పీసీ ధర్నా విజయవంతం చేయండి.

**- టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టీ వెంగళరావు**



**పాలేరు ఆర్సీ,20ఆగస్టు ( తరంగాలు)** ప్రభుత్వ ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినా కనీస స్పందన లేదని, టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టీ.వెంగళరావు అన్నారు. కూసుమంచి మండల కేంద్రంలోని వనరుల కేంద్రంలో బుధవారం టీపీటీఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలను చర్చల పేరుతో కాలయాపన చేస్తూ ప్రభుత్వం తన ఉదాసీనత వైఖరిని అవలంభిస్తుందని తెలిపారు. ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వేసిన చందంగా మారిందని చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు చెప్పటానికి బదులు రికార్డులు, రిపోర్టులకే సమయం వృధా అవుతుందని, దీన్ని సవరించి, విద్యా బోధనకే ఎక్కువ సమయం కేటాయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 23 జరిగే చలో హైదరాబాద్ మహా ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి జిల్లా బాధ్యులు జీ.మల్లయ్య, టీ.రామకోటి, మండల అధ్యక్షులు యాకయ్య, నాయకులు భద్రు, నరసింహారావు, స్వరూప, శంకర్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇస్రో చైర్మన్ నుంచి స్పోర్ట్స్ లో డాక్టరేట్ పట్టాను పొందిన సునీల్ కుమార్ గౌడ్

**మహబూబాబాద్ ఆగస్టు 20 తరంగాలు** చిన్నగూడూరు మండల కేంద్రానికి చెందిన గాడిపల్లీ చక్రయ్య (సీనియర్ జర్నలిస్టు) కుమారుడు సునీల్ కుమార్ గౌడ్ వ్యాయామ విద్యా (స్పోర్ట్స్) విభాగంలో ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. హైదరాబాద్ లోని టాగూర్ ఆడిటోరియంలో మంగళవారం ఉదయం నిర్వహించిన 84వ స్నాతకోత్సవంలో వర్సిటీ వైస్ చాన్సలర్ కుమార్, తెలంగాణ రాష్ట్ర గవర్నర్, చాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ, భారత దేశ ఇస్రో చైర్మన్ నారాయణ్ సమక్షంలో డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. యూనివర్సిటీ మాజీ ఎడ్యుకేషన్ డీన్ సీనియర్ ప్రొపెసర్. వెంకట్ రెడ్డి పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్ ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, చిన్న గూడూరు గ్రామస్తులు, స్నేహితులు డాక్టర్. సునీల్ కుమార్ నీ అభినందించారు. గతంలో కాకతీయ యూనివర్శిటీలో జరిగిన 21వ స్నాతకోత్సవంలో బంగారు పతకం అలాగే ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 81వ స్నాతకోత్సవంలో వ్యాయామ విద్యా (స్పోర్ట్స్) విభాగంలో బంగారు పతకాలను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ చేతులమీదుగా అందుకున్నారు.



## కేక పెట్టించిన గ్లామరస్ బ్యూటీ నేహా శెట్టి

సోషల్ మీడియాలో ఒక్కసారిగా సెగలు పుట్టిస్తుంది క్రేజీ హీరోయిన్ నేహా శెట్టి. ఈ ముద్దుగుమ్మ విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. తాజాగా నేహా షేర్ చేసిన ఫోటోస్ చూసి ఆశ్చర్యపోతున్నారు ఫ్యాన్స్. ఆమె పోస్టులకు క్రేజీగా కామెంట్స్ చేస్తున్నారు.సిద్ధు జొన్నలగడ్డ సరసన డీజే టిల్లు సినిమాతో ఓవర్ నైట్ స్టార్ డమ్ సంపాదించుకుంది నేహా శెట్టి. ఈ సినిమాలో మోడ్రన్ లుక్స్ తో కుర్రకారుకు నిద్రలేకుండా చేసింది. ఈ మూవీ తర్వాత ఈ అమ్మడు క్రేజ్ మారిపోయింది. ఎక్కడ చూసినా ఈ చిన్నది పేరే వినిపించింది. తెలుగులో వరుస ఆఫర్స్ అందుకుంటూ అతి తక్కువ సమయంలోనే స్టార్ డమ్ సొంతం చేసుకుంది. తెలుగులోనే కాకుండా కన్నడ ఇండస్ట్రీలోనూ వరుస సినిమాల్లో నటిస్తుంది. డీజే టిల్లు సినిమా ఈ బ్యూటీకి వరుసగా ఆఫర్స్ తెచ్చిపెట్టింది. అయితే కొన్నాళ్లుగా టాలీవుడ్ లో సైలెంట్ అయింది నేహా శెట్టి. డీజే టిల్లు తర్వాత ఒకటిరెండు చిత్రాల్లో కనిపించిన ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు మత్రం ఒక్క సినిమా సైతం ప్రకటించలేదు. కేవలం కన్నడలోనే సినిమాలు చేస్తుంది. తెలుగులో పెద్దగా ఆఫర్స్ అందుకోలేకపోతుంది ఈ భామ. కానీ సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్ గా ఉంటుంది. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ నెట్టింట సందడి చేస్తుంటుంది. అలాగే ఏదోక క్రేజీ పిక్ షేర్ చేస్తూ ఫాలోవర్లను ఆకట్టుకుంటుంది. ఈ క్రమంలోనే తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోలు ఆకట్టుకుంటున్నాయి.




## పవన్ కల్యాణ్ అభిమానులకు సర్‌ప్రైజ్..


### తమ్ముడు రీరిలీజ్ పుట్టినరోజున కాదు..!

టాలీవుడ్ స్టార్ యాక్టర్ పవన్ కల్యాణ్ ప్రస్తుతం ఓజీ, ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలను పూర్తి చేసే పనిలో ఉన్నాడని తెలిసిందే. అభిమానులకు ఏదో ఒక అప్‌డేట్ ఇస్తూ వారిలో జోష్ నింపుతున్నాడు. పవన్ కల్యాణ్ కెరీర్‌లో వన్ ఆఫ్ ది ల్యాండ్ మార్క్ సినిమాగా నిలుస్తుంది తమ్ముడు. సెప్టెంబర్ 2న పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా హిట్ సినిమాలైన తమ్ముడు, జల్సా థియేటర్లలో గ్రాండ్‌గా రీరిలీజ్ అవుతున్నాయని తెలిసిందే. వీటిలో మొదట తమ్ముడు సెప్టెంబర్ 2న రీరిలీజ్‌కు సిద్ధమైంది.అయితే ఎవరూ ఊహించని విధంగా అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చారు మేకర్స్. తమ్ముడు రెండు రోజుల ముందుగానే అంటే ఆగస్టు 30నే థియేటర్లలో సందడి చేయనుంది. ఈ లెక్కన తమ్ముడు కోసం చాలా ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్న అభిమానులకు మరో రెండు రోజులు కలిసొచ్చాయన్నమాట. తాజా అప్‌డేట్ ఇక ఇప్పటి నుంచే ఆ రోజు ఎప్పుడొస్తుందా అని అభిమానులు లెక్కపెట్టుకుంటున్నారట. పీఏ అరుణ్ ప్రసాద్ డైరెక్ట్ చేసిన ఈ చిత్రానికి రమణ గోగుల మ్యూజిక్ డైరెక్టర్‌గా పని చేశాడు. బూరుగుపల్లి శివరామకృష్ణ నిర్మించిన ఈ చిత్రంలో ప్రీతి జంగియాని, అదితీ గోవిత్రికర్, అచ్యుత్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. తమ్ముడు సాంగ్స్ మ్యూజిక్ లవర్స్ ఆల్ టైం ఫేవరేట్ హిట్ లిస్టులో ఉంటాయని తెలిసిందే.

## పొట్టి అంటూ ఏడిపించే వారు..

### షాకింగ్ విషయం చెప్పిన యంగ్ బ్యూటీ ఇవానా

లేటెస్ట్ సెన్సేషన్ ఇవానా.. ఈ ముద్దుగుమ్మ చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ మొదలు పెట్టింది. ఆతర్వాత హీరోయిన్ గా మారింది. తమిళ్ లో లవ్ టుడే సినిమాతో పరిచయం అయ్యింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా తెలుగులోనూ డబ్ అయ్యి మంచి హిట్ గా నిలిచింది. ఈ సినిమా తర్వాత ఇవానా రీసెంట్ గా సింగిల్ సినిమా చేసింది.శ్రీవిష్ణు హీరోగా నటించిన సింగిల్ సినిమా రీసెంట్ గా విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో ఇవానా తన అందంతో పాటు నటనతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సినిమా సక్సెస్ ను ఎంజాయ్ చేస్తుంది ఇవానా. ఇక ఇప్పుడు ఈ చిన్నదానికి తెలుగులో క్రేజీ ఆఫర్స్ క్యూ కడుతున్నాయి. ఇదిలా ఉంటేగతంలో ఓ ఇంటర్వ్యూలో ఇవానా మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్స్ చేసింది. చిన్నతనంలో హైట్ విషయంలో చాలా మంది ఏడిపించేవారు అని తెలిపింది. చిన్నప్పుడు నేను హైట్ తక్కువగా ఉండటంతో చాలా అవమానాలు, రిజక్షన్స్ ఎదుర్కొన్నా. స్కూల్‌లో నన్ను ఫ్రెండ్స్ 'పొట్టి' అని ఏడిపించేవారు అని తెలిపింది.వాళ్ల మాటలు చాలా బాధపెట్టేవి దాంతో నేను చదువు పై పెద్దగా దృష్టి పెట్టలేకపోయాను అని తెలిపింది. ఇక చిన్న వయసునుంచే సినిమాల పై ఇంట్రెస్ట్ ఉండేది అని చెప్పుకొచ్చింది. ఇవానాకు తెలుగులో 'హ్యాపీడేస్' అంటే చాలా ఇష్టమట. ఈ సినిమా సాంగ్స్ తన ఫెవరెట్ అని తెలిపింది అని చెప్పుకొచ్చింది.. అలాగే ఫేవరెట్ హీరో అల్లు అర్జున్.ఇక ఈ చిన్నదనికి ఇప్పుడు వరుసగా అవకాశాలు అందుకుంటుంది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది ఈ అమ్మడు. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ చిన్నది తన ఫొటోలతో ఆకట్టుకుంటుందీ అందాల తార.





## నల్ల చీరలో కుర్రాళ్ల గుండె గుల్ల చేస్తున్న నివేదా పేతురాజ్..

మోడల్ గా కెరీర్ ప్రారంభించిన నివేదా పేతురాజ్ ఆ తర్వాత హీరోయిన్ గా మారింది. ఈ చిన్నది 2016లో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. ఈ క్రమంలోనే.. తమిళ, తెలుగు చిత్రాలలో నటిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంది.ఒరు నాల్ కూతు (2016) అనే తమిళ చిత్రంతో నివేదా పేతురాజ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆతర్వాత తెలుగులో మెంటల్ మదిలో చిత్రంతో అరంగ్రేట్రం చేసింది. శ్రీవిష్ణు హీరోగా నటించిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది.ఆతర్వాత వరుసగా తెలుగులో నటించింది. సాయి ధరమ్ తేజ్ హీరోగా నటించిన చిత్రలహరి సినిమాలో సెకండ్ హీరోయిన్ గా చేసింది. బ్రోచేవారెవరురా, అల వైకుంఠపురములో, బ్లడీ మేరీ, విరాట పర్వం ,దాస్ కా ధమ్కీ నటించింది.విశ్వక్ సేన్ హీరోగా నటించిన దాస్ కా ధమ్కీ సినిమాలో నటనతో పాటు తన అందంతో ఆకట్టుకుంది ఈ బ్యూటీ. ఇక రీసెంట్ గా పరువు అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది ఈ చిన్నది. ఓటీటీలో రిలీజ్ అయిన ఈ సినిమా పర్లేదు అనిపించుకుంది.తాజాగా ఓ ఇంటర్వ్యూలో నివేదా పేతురాజ్ మాట్లాడుతూ.. ఆస్కతికర వ్యాఖ్యలు చేసింది. ఈ రోజుల్లో అందరూ లవ్ చేయడం లేదా డేటింగ్ చేస్తున్నారు. చాలా మంది సింగిల్ గా ఉండటానికి భయపడుతున్నారు అని తెలిపింది. అలాగే అమ్మాయిలు డేటింగ్ చేసే ముందు ఆ అబ్బాయి గురించి బాగా తెలుసుకోవాలి. ముందు ఫ్రెండ్షిప్ చేసి ఆ తర్వాత డేటింగ్ చేయాలి అని చెప్పుకొచ్చింది.

## ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి



నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా జంటగా రూపొందుతున్న చిత్రం 'గుర్రం పాపిరెడ్డి'. డార్క్ కామెడీ కథాంశంతో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి మురళీమనోహర్ దర్శకుడు. వేణు సద్ది, అమర్ బురా, జయకాంత్(బాబీ) నిర్మాతలు. నిర్మాణం తుదిదశకు చేరుకున్న ఈ చిత్రం త్వరలో విడుదల కానుంది.ప్రమోషన్స్‌లో భాగంగా ఈ సినిమా నుంచి ఓ లిరికల్ సాంగ్‌ని మేకర్స్ విడుదల చేశారు. 'ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి..' అంటూ సాగే ఈ పాటను సురేష్ గంగుల రాయగా, కృష్ణ సౌరభ్ స్వరపరిచారు. లక్ష్మిమేఘన, ఎంసీ చేతన్ ఆలపించారు. హీరో పాత్రను ఉత్తేజపరిచేలా ఈ పాట సాగింది. బ్రహ్మానందం, యోగిబాబు, ప్రభాస్‌శ్రీను తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: అర్జున్ రాజా, సమర్పణ: డా.సంధ్య గోలీ.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana

**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**